వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, మార్చి 10, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

# కలిసొచ్చిన కరీంనగర్ నుంచే శంఖారావానికి భారీ కసరత్తు

**హైదరాబాద్:** శాసనసభ ఎన్నికల్లో ఎదురైన ఓటమితో నిరాశా నిస్పృహల్లోకి వెళ్లిన పార్టీ యంత్రాంగంలో జోష్ నింపేందుకు బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమాయత్తమవుతు న్నారు. శాసనసభ ఎన్నికల అనంతరం తుంటి ఎముక విరగడంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్ ఇటీవలి కాలంలోనే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేఆర్ఎంబీ పరిధిలోకి కృష్ణా ప్రాజెక్టు లను అప్ప గించే ప్రతిపాదనలకు వ్యతిరేకంగా నల్లగొండలో నిర్వహించిన బహిరంగసభకు మాజీ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా హాజరైన ఆయన తరువాత తెలంగాణ భవన్‌లో జరిగిన పార్లమెంటరీ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇదే ఊపులో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను గెలవడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఇటీవల పార్టీ కార్యాలయంలో జరిగిన కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గాల సమావే శంలో కరీంనగర్ వేదికగా భారీ బహిరంగసభకు పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు సమర శంఖారావం పూరిస్తూ ఈనెల 12న కరీంనగర్‌లోని - 2వ పేజీలో

# కారు.. కొడవలి!




ఇప్పటికే అనధికారికంగా లెఫ్ట్, బీఆర్ఎస్ మధ్య మంతనాలు జరుగుతున్నట్లు కమ్యూనిస్టు వర్గాలు పేర్కొంటున్నాయి.

**బీఆర్ఎస్ వైపు వామపక్షాల చూపు**

**లోక్‌సభ ఎన్నికల్లో కలిసివెళ్లే దిశగా అడుగులు**

**బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు నేపథ్యంలో కొత్త పరిణామం**

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత్ రాష్ట్ర సమితితో కలిసి పనిచేసే దిశగా వామ పక్షాలు అడుగులు వేస్తున్నాయి. బీజేపీ ఓటమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న కమ్యూని స్టు పార్టీలు.. అందుకు కలిసి వచ్చే అవకాశం ఉన్న, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఇటీవల బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ భే టీ అయిన సంగతి తెలిసిందే.

కాగా వచ్చే ఎన్నికల్లో కలిసి పనిచేయాలని ఈ రెండు పార్టీలూ నిర్ణయించాయి. త్వరలోనే పొత్తుకు సంబంధించిన విధివిధానాలు, సీట్ల పంపకాలపై చర్చలు జరగనున్నాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓటమి పాలైన బీఆర్ఎస్, సార్వత్రిక ఎన్నికల్లో పైచేయి సాధించడం ద్వారా రాష్ట్రంలో తమ పట్టును నిరూపించుకోవాలనే పట్టుదలతో ఉంది. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో విజయం సాధించి అధికార పార్టీకి సవాల్ విసరాలనే ఆలోచనతో ఉంది. ఈ నేపథ్యంలో కొందరు బీఆర్ఎస్ నేతల నుంచి కమ్యూనిస్టు పార్టీలకు కూడా పిలుపు వచ్చి నట్లు తెలిసింది. తాము వచ్చి చర్చలు జరుపుతామని, అందుకు సుముఖమేనా అని బీఆర్ఎస్ వర్గాలు అడిగినట్లు కామ్రేడ్లు చెబుతు న్నారు. ఇప్పటికే అనధికారికంగా లెఫ్ట్, బీఆర్ఎస్ మధ్య మంతనాలు జరుగుతున్నట్లు కమ్యూనిస్టు వర్గాలు పేర్కొంటున్నాయి.

**కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలనుకున్నా..**

వాస్తవానికి బీజేపీని ఓడించేందుకు 'ఇండియా'కూటమిలో భాగమైన కాంగ్రెస్‌తో, రాష్ట్రంలోనూ కలిసి వెళ్లాలని కమ్యూనిస్టు పార్టీలు భావిం చాయి. చెరో సీటు ఇస్తే చాలన్నట్టుగా సంకేతాలు పంపాయి. కానీ దేశవ్యాప్తంగా పొత్తులు కుదుర్చుకుంటూ, రాష్ట్రంలో సైతం ఇప్పటికే అభ్యర్థుల ప్రకటన ప్రారంభించిన హస్తం పార్టీ నుంచి ఇప్పటివరకు ఈ దిశగా ఎలాంటి చొరవా, కదలిక లేకపోవడం వామపక్షాలను ఆగ్రహానికి గురి చేస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్‌తో పొత్తు ఆలోచనలో లెఫ్ట్ పార్టీలు ఉన్నట్టు తెలుస్తోంది.

**అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ పొత్తు**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌తో కలిసి వెళ్లాలని సీపీఐ, సీపీ ఎం భావించాయి. అయితే 'ఇండియా'కూటమికి కాంగ్రెస్ నేతృత్వం వహిస్తున్నందున వామపక్షాలతో జట్టు కట్టకూడదని బీఆర్ఎస్ నిర్ణయించింది. దీంతో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని - 2వ పేజీలో

మళ్లీ వస్తుందో లేదో తెలియదు.. కాంగ్రెస్ ఎప్పటికీ ఉంటుంది: భట్టి



# బీఆర్ఎస్ టెంపరరీ పార్టీ

**మా నిర్ణయాలు శాశ్వత ప్రాతిపదికన ఉంటాయి**

**కొండలు, గుట్టలకు రైతుబంధు ఇవ్వబోం**


**వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ఉద్దేశం లేదు**

**విద్యుత్ జీరో బిల్లులు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి**

**ఉద్యోగులకు కచ్చితంగా ఒకటో తేదీన జీతాలు ఇస్తాం**

**హైదరాబాద్:** "బీఆర్ఎస్ టెంపరరీ పార్టీ. కొంతకాలం ఉంది. మళ్లీ వస్తుందో లేదో తెలియదు. ఆ పార్టీ అధికారంలో ఉండగా ఎన్నికల కోసమే కరెంట్ ఇచ్చేది. కాంగ్రెస్ అలా కాదు. కొన్ని దశాబ్దాల పాటు అధికారంలో ఉంది. మరికొంతకాలం పాలిస్తుంది. ఎప్పటికీ ఉంటుంది. మాకు బాధ్యతలున్నాయి. ఎన్నికల కోసమే కరెంట్ ఇవ్వం. నిర్ణయాలన్నీ శాశ్వత ప్రాతిపదికతో ఉంటాయి.." అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కరెంట్ కోతలు - 2వ పేజీలో

# ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు



**గతేడాది 14 శాతం అధికంగా వర్షాలు పడ్డాయి**

**కాళేశ్వరాన్ని నిర్లక్ష్యం చేయడంతోనే పొలాలు ఎండుతున్నాయి**

**మేడిగడ్డలో రిపేరు చేసి నీళ్లు ఎత్తిపోసేవాడు**

**ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బోనస్ జీవో తేవాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు**

**సిరిసిల్ల:** తెలంగాణలో పొలాలు ఎండుతున్నాయి.. మోటార్లు కాలుతున్నాయి.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు విమర్శిం చారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం తోనే కరువు వచ్చిందని ఆరోపించారు. రాజన్నసి రిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. లంకెబిందెలు ఉన్నాయని వస్తే ఉత్త మట్టికుండలే ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, లంకెబిందెల కోసం రాత్రిపూట గడ్డపార, తట్టలతో వెతికేవాళ్లను ఏం అంటారని కేటీఆర్ ప్రశ్నించా రు. రాష్ట్రాన్ని దొంగచేతిలో పెట్టారని ధ్వజమెత్తా రు. ఈ ఏడాది కాలం లేక కరువు వచ్చిందంటు న్నారని, కానీ గతేడాది 14 శాతం అధికంగా వర్షాలు పడ్డాయని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి నీళ్లను ఎత్తిపోస్తే.. ఒక్క ఎకరం కూడా ఎండిపోయేది కాదన్నారు. అదే కేసీ ఆర్ ముఖ్య మంత్రి అయి ఉంటే.. మేడిగడ్డ వద్ద కుంగిపోయిన రెండు పిల్లర్లకు రిపేరు చేయించే వారన్నారు. దేశంలోని 5వేల టిప్పర్లను, 4వేల ప్రొక్లెయిన్‌లను తెప్పించి, కాంట్రాక్టర్‌తో మాట్లాడి రెండు నెలల్లో రిపేరు చేయించి నీళ్లు ఎత్తిపోసేవా డని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

**రైతుల రుణమాఫీ ఏది ?**

డిసెంబర్ 9వ తేదీన ప్రమాణ స్వీకారం చేయగానే రైతుల రూ.2లక్షల రుణాలను మాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు రుణ మాఫీ చేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు. రైతు బంధు ఎందుకు వేయలేదని నిలదీశారు. పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఎందుకు ఇవ్వలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు - 2వ పేజీలో

# ఆర్టీసీ ఉద్యోగులకు 21% ఫిట్‌మెంట్

- ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- కొత్త జీతాలు జులైలో చేతికి.. బకాయిలు వడ్డీ లేకుండా పదవీ విరమణ సమయంలో చెల్లింపు
- సంస్థలో 42,057 మందికి ప్రయోజనం



**హైదరాబాద్:** ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ప్రకటించారు. ఫిట్‌మెంట్ జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది. కార్మికులకు కొత్త వేతనాలు జులైలోచేతికి అందుతాయి. ఆర్టీసీలో ఉద్యోగులకు నాలుగేళ్లకు ఓసారి వేతన సవరణ జరిగే విధానం ఉంది. 2017, 2021..రెండు వేతన సవరణలు అమలవ్వాలి. 2017కు సంబంధించి గత ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు 16 శాతం మధ్యంతర భృతి ప్రకటించింది. వేతన సవరణ - 2లో

బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, క్రాంతికిరణ్, నరేందర్ ఆరోపణ



# రేవంత్, బాబుల మధ్య అదే చర్చ

**బేగంపేట ఎయిర్‌పోర్టులో రెండు గంటలు భేటీ**

**రేవంత్‌ను కలిసిన తరువాతే బాబు.. అమిత్‌షాను కలిశారు**

**రేవంత్‌ను బీజేపీలోకి తెస్తానని అమిత్‌షాకు బాబు మాటిచ్చారు**

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు చంద్రబా బుతో రెండు గంటల పాటు బేగంపేట ఎయిర్ పోర్టులో చర్చలు జరి పారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. రేవంత్‌ను కలిసిన తర్వాతే చంద్రబాబు అమిత్ షాను కలిశారని వివరించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్‌ను బీజేపీ వైపు తీసుకొస్తానని చంద్రబాబు అమిత్ షాకు హామీ ఇచ్చారని ఆరోపించారు. రేవంత్‌కు చంద్రబాబు ఎంత చెబితే అంతే అని వారు విశ్లేషించారు. తెలంగాణ భవన్‌లో శనివారం మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ ,క్రాంతి కిరణ్, నన్నప నేని నరేందర్, బీఆర్ఎస్ నేతలు దేవీప్రసాద్, రాకేష్ కుమార్, గట్టు రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మోదీ వద్ద బీజేపీ సీఎం లకు దొరకని ప్రాధాన్యత కాంగ్రెస్ సీఎం రేవంత్‌కు దొరుకుతోందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ బీజేపీతో జత కట్టడం ఖాయంగా కనిపిస్తోందని బీఆర్ఎస్ నేతలు అభిప్రాయపడ్డారు. మోదీని రేవంత్ పెద్దన్నగా సంభోధించిన తర్వాత వారిద్దరి బంధం బలపడిందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ - 2వ పేజీలో

ప్రజాహిత యాత్రలో బండి సంజయ్



# ఆరు గ్యారంటీలకు కాంగ్రెస్ తూట్లు

**రామడుగు/గంగాధర:** గత ఎన్నికల్లో అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రె స్.. అధికారంలోకి వచ్చాక ఆ పథకాలకు తూట్లు పొడుస్తోందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధా న కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్‌రావుపేట, రామ డుగు, శ్రీరాములపల్లి, తిర్మలాపూర్, షానగర్‌లో బండి సంజయ్‌కుమార్ శనివారం పర్యటించి, వివిధ అభివృద్ధి పను లకు శంకుస్థాపన చేశారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ప్రజలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.106.04 కోట్లు వెచ్చించి రామగుండంలో పలు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే బంగ్లాదేశ్, పాకి స్తాన్ నుంచి నిధులు తీసుకొస్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు విడుదల చేయిస్తామని అన్నా రు. మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, బీజేపీ రామడుగు మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, అనారోగ్యంతో బాధపడుతు న్న బీజేపీ నాయకుడు డబుల్‌కార్ రాజును బండి సంజయ్ పరామర్శించారు.

**జీతాలివ్వడానికి డబ్బుల్లేవ్..:** ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బండి సంజయ్ దుయ్యబట్టారు. గంగాధరలో చేపట్టిన ప్రజాహితయాత్రలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అంది స్తామని గతంలో మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, పైసా ఇవ్వ కుండా వారిని మోసం చేశారని ధ్వజమెత్తారు. సాగునీరు విడుదల చేయకపోవడంతో గంగాధర మండలంలో పంటలు ఎండిపోతు న్నాయని, తక్షణం నీటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఫాంహౌజ్ ఇటుకలు కూడా మిగలవు!



రానున్న లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు గెలుస్తామని చెబుతున్న ప్రధాని మోదీ.. పొత్తులెందుకు పెట్టుకుంటున్నారు. ఏపీలో చంద్రబాబునాయుడు, ఒడిశాలో నవీన్ పట్నాయక్, కర్ణాటకలో దేవెగౌడ, బిహార్‌లో నీతీశ్‌లతో.. ఇలా ప్రతి రాష్ట్రంలోనూ మోదీ పొత్తులు పెట్టుకుంటున్నారు. అక్రమ కేసులు పెట్టించి.. వారితోనే కలుస్తున్నారు. గత పదేళ్లలో భారాస అభివృద్ధిని గాలికొదిలేసింది. మేం సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చాం. మన ప్రభుత్వాన్ని పడగొట్టేవారు ఉన్నారా? - సీఎం రేవంత్‌రెడ్డి

**అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ: సీఎం హెచ్చరిక**

**మెట్రో విస్తరణను ఆపాలనుకునే వారికి శిక్ష తప్పదు**

**హైదరాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు**

**హైదరాబాద్: కర్మన్‌ఘాట్, ఉప్పల్:** అభివృద్ధి పనులను అడ్డుకునే వారిని ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మెట్రో విస్తరణ పనులను అడ్డుకునే వారికి నగర బహిష్కరణ శిక్ష విధిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మేడ్చల్‌లో ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశారు. బైరామల్‌గూడలో నిర్మించిన పైవంతెన, ఉప్పల్ నల్ల చెరువు సమీపంలో నిర్మించిన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా కండ్లకోయలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రజా ఆశీర్వాదరి సభలో, బైరామల్‌గూడ, ఉప్పల్ కార్యక్రమాల్లోనూ ప్రసంగిం చారు. "హైదరాబాద్‌లోని పాత బస్తీలో మెట్రోను విస్తరించాలన్న ప్రతిపాదనకు కేంద్రం అనుమతిచ్చింది. నేను, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. అంతలోనే మెట్రో రైలుమార్గం విస్తరణను అడ్డుకు నేందుకు కేంద్రానికి ఒకాయన లేఖ రాశా డు. అభివృద్ధికి సహకరించకపోతే అతనికి నగర బహిష్కరణ శిక్ష పడుతుంది. ఈ రోజు పనులు ఆపమని వాళ్లు చెబుతు న్నా రు. మీకు పాత బస్తీని అభివృద్ధి చేయ డం రాదు. మేం చేస్తున్నాం. అడ్డుకోవద్దని హెచ్చరిస్తున్నా. ఇది అధికారిక కార్యక్ర మం అయినందువల్ల పూర్తి వివరాలు చెప్పలేకపోతున్నా. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే.. పక్కనే ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌లోని గోడల్లో ఒక్క ఇటుకైనా ఉంటుందా? ప్రజల - 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, మార్చి 10, 2024

# ఆర్టీసీ ఉద్యోగులకు 21% ఫిట్‌మెంట్

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఆర్టీసీ కార్మికులు ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నారు. శనివారం రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించారు. 2017 ఏప్రిల్ 1 నుంచి ఫిట్‌మెంట్ బకాయిలు ఇవ్వాల్సి ఉండగా వాటిని ఉద్యోగుల పదవీ విరమణ సమయంలో అందజేస్తామని ఆర్టీసీ పేర్కొంది. ఆ మొత్తాన్ని వడ్డీ లేకుండా చెల్లిస్తామని స్పష్టం చేసింది.

**ఏటా భారం రూ.418 కోట్లు:** తాజా ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీపై ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం పడుతుందని అంచనా.

### బోనస్ ఇచ్చే స్థాయికి తీసుకెళతాం: పొన్నం

ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం తెలిపారు. ఆర్టీసీలో దాదాపు మూడు వేల కొత్త నియామకాలు చేపడతామని చెప్పారు. 'ఆర్టీసీని లాభాల బాట పట్టిస్తున్నాం. కార్మికులకు బోనస్ ఇచ్చే స్థాయికి తీసుకెళతాం' అని పొన్నం తెలిపారు. మహిళలకు ఆర్టీసీ.. ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంటే భారాస ఆటో కార్మికుల్ని రెచ్చగొడుతోందని పొన్నం మండిపడ్డారు. 'గత ప్రభుత్వ హయాంలో మెట్రో వచ్చింది. లక్షలమంది అందులో ప్రయాణిస్తున్నారు. అప్పుడు ఆటోకార్మికులకు నష్టం జరగలేదా' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. ఏపీఎస్ఆర్టీసీ, టీఎస్ఆర్టీసీల మధ్య ఆస్తుల, అప్పుల పంపకాలు, విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్ర హోంశాఖ ఈనెల 11న సమావేశం నిర్వహిస్తోందని తెలిపారు.

### 6 నెలల్లో 2,515 కొత్త బస్సులు: సజ్జనార్

2013 వేతన సవరణకు సంబంధించి రూ.280 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందనీ..రెండు, మూడు రోజుల్లో కార్మికులకు ఆ డబ్బులు అందుతాయని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఆరు నెలల్లో 2,515 కొత్త బస్సులు వస్తాయన్నారు.

# రేవంత్, బాబుల మధ్య అదే చర్చ

(మొదటి పేజీ తరువాయి)

మరో ఏక్ నాథ్ షిండే, హిమంత్ బిశ్వశర్మగా మారుతారని ఆరోపించారు.

### బాబు మాదిరిగానే రాష్ట్రంలో ఇప్పుడు మళ్లీ కరువు

చంద్రబాబు సీఎంగా ఉండగా తెలంగాణలో కరువు ఉండేదని, ఇప్పుడు చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణలో మళ్ళీ కరువు వచ్చిందని వారు విమర్శించారు. రేవంత్ పత్రికల్లో ఇచ్చే అధికారిక ప్రకటనల్లో ఇప్పటికే మార్పు వచ్చిందనీ, ఉపముఖ్యమంత్రి భట్టి ఫొటో ప్రకటనల్లో అదశ్యమయ్యిందన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ ప్రకటనల్లో అమిత్ షా, చంద్రబాబు ఉంటారని ఆరోపించారు. గతంలో చంద్రబాబు ఆదేశాల మేరకే తెలంగాణ ఉద్యమంపై రేవంత్ రైఫిల్ ఎక్కు పెట్టారని గుర్తు చేశారు. రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నరేంద్రమోడీ చేతిలో పెడుతున్న తీరును కాంగ్రెస్ శ్రేణులు గమనించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రభుత్వం మారుతుందని బీజేపీ నేతలు ఇస్తున్న ప్రకటనలు రేవంత్‌ను దష్టిలో పెట్టుకుని ఇస్తున్నవేనని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, నేతలు ఆరోపించారు.

# ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

(మొదటి పేజీ తరువాయి)

ముందే రైతులకు బోనస్ ఇచ్చే జీవోను తేవాలని డిమాండ్ చేశారు.

**కేసీఆర్‌ను నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారు:** ఉద్యమ నాయకుడిని, తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను పట్టుకుని నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేగులు మెడలో వేసుకుంటా.. గొంతు కోస్తా.. లాగులో తొండలు వదులుతా అంటూ.. సీఎం రేవంత్‌రెడ్డి దారుణంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజకీయాలు ఎన్నికల్లో చూసుకుందాం.. రైతులు చావకముందే కాళేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి ఎండిపోతున్న పొలాలకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారులు కూడా కాంగ్రెస్ తొత్తుల్లాగా పని చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ముందే చెప్పారని మోసపోతే.. గోసపడతామని, గొర్రె కసాయి వాడిని నమ్మినట్లు కాంగ్రెస్‌ను నమ్మి గోసపడుతున్నారన్నారు. పోయిన చోటే వెతుక్కో వాలనే చందంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలిసొచ్చిన కరీంనగర్ నుంచే శంఖారావానికి భారీ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో లక్ష మందితో సభ నిర్వహించాలని నిర్ణయించారు. నల్లగొండలో నిర్వహించిన బహిరంగసభ కృష్ణా జలాల అంశంపైనే కాగా, కరీంనగర్ సభను మాత్రం ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధమనే వాయిస్‌ను జనంలోకి తీసుకెళ్లే ఉద్దేశంతో నిర్వహిస్తున్నారు. 2001లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ఎన్నికల సభలను కరీంనగర్ నుంచే ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. కలిసొచ్చిన ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానాన్ని ఇందుకు మరోసారి వేదికగా ఎంచుకున్నారు.

# ఫాంహౌస్ ఇటుకలు కూడా మిగలవు!

(మొదటి పేజీ తరువాయి)

నుంచి దోచుకున్న సొమ్ముతో ఎవరినైనా కొనాలని చూస్తే.. తెలంగాణ ప్రజలు ఊరుకుంటారా? అలాంటి వారిని సామాజిక బహిష్కరణ చేస్తారు.

**28 వేల ఉద్యోగాల్లో 43 శాతం ఆడబిడ్డలే...:** పదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క ప్రభుత్వ ఉద్యోగమైనా కేసీఆర్ ఇచ్చారా? ఒక్క నోటిఫికేషన్ కూడా రాక విద్యార్థులు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ.. ఇంటికి తిరిగివెళ్లలేక ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితిని ఆనాటి ప్రభుత్వం కల్పించింది. మేం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 28 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఆడబిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత అంటున్నారు. ఇచ్చిన ఉద్యోగాల్లో 43 శాతం మంది ఆడబిడ్డలే ఉన్నారు.

**మేడిగడ్డ సంగతి తేల్చుతారు..:** మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగాయని, మరమ్మతులు చేయడం లేదని కేటీఆర్ అంటున్నారు. ఇల్లు కడుతుంటే.. రెండు పిల్లర్లు కుంగితే నిలబడుతుందా? మేడిగడ్డలో దాదాపు పది పిల్లర్లు 2 మీటర్ల మేర కుంగిపోయాయి. అవి మరమ్మతుకు పనికివస్తుందో, లేదో నిపుణులు తేల్చుతారు. 40-50 ఏళ్లయినా మేం కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు అలాగే ఉన్నాయి. ఎన్ని తుపాన్లు వచ్చినా తట్ట మట్టి అయినా కొట్టుకుపోయిందా? రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం.. మూణ్నాళ్లకు కూలుతుందా? జవహర్‌నగర్ డంపింగ్ యార్డుతో ఈ ప్రాంతం కలుషితమవుతోంది. దాన్ని గత ప్రభుత్వం చక్కదిద్దలేదు. హైటెక్ సిటీలో ఎకరం భూమి రూ.100 కోట్లు పలుకుతోంది. మేడ్చల్‌లో రూ.10 కోట్లు కూడా పలకడం లేదు. సరైన రోడ్లు, అభివృద్ధి లేకనే ఈ పరిస్థితి నెలకొంది.

**ఈటల ఏం చేశారని ఓట్లడుగుతారు?:** మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలో భాజపా నుంచి పోటీలో ఉన్న ఈటల రాజేందర్ ఏనాడైనా మన దగ్గరకు వచ్చారా? మంత్రిగా ఉన్నా మన వైపు చూశారా? ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేశారా? పాలమూరు నుంచి వచ్చిన నన్ను ఇక్కడి సమస్యలపై కొట్లాడితే గెలిపించారు. ఏం చేశారని ఈటల ఓట్లు అడుగుతారు? వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే.. అభివృద్ధి పనులకు నిధులు తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ నెల 13 లోపు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని ప్రకటిస్తారు. తర్వాత మళ్లీ మరొక బహిరంగ సభ పెట్టుకుందాం" అని సీఎం తెలిపారు.

**వైబ్రెంట్ తెలంగాణ-2050 దిశగా..:** "రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వైబ్రెంట్ తెలంగాణ-2050 నినాదంతో ప్రణాళిక రచిస్తున్నాం. అంతర్జాతీయ సంస్థలతో సర్వే చేయిస్తున్నాం. హైదరాబాద్ నుంచి ఓఆర్ఆర్ వరకు ఉన్న జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కింద చేర్చుతాం. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని పట్టణ తెలంగాణగా, ఆర్ఆర్ఆర్ నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా పరిగణించి.. మెగా మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తాం. దాన్ని ప్రజల ముందుంచి.. వారి సలహాలు, సూచనలతో తుది ప్రణాళిక ప్రకటిస్తాం. నగరం అన్నివైపులా ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమలు విస్తరిస్తాం. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయంతో హైదరాబాద్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. వాటి కారణంగానే హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది. మూడొంతుల ఆదాయం నగరం నుంచే వస్తోంది. మూసీని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో అభివృద్ధి చేస్తాం. అందుకు రూ.40 వేల నుంచి రూ.50 వేల కోట్లు ఖర్చవనున్నాయి. ఇప్పటికే కేంద్రానికి ప్రణాళిక పంపాం. ఎల్బీనగర్ ప్రాంతం అభివృద్ధికి ప్రణాళికలున్నాయి. నాగోల్ మెట్రోను ఎల్బీనగర్‌తో కలిపి.. చాంద్రాయణగుట్ట, మైలార్ దేవ్‌పల్లి మీదుగా విమానాశ్రయానికి తీసుకెళ్తాం. 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడితే ఉక్కుపాదంతో అణచివేస్తాం.

# 65 ఐటీఐల్లో స్కిల్ సెంటర్లు

### టాటా గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం



**హైదరాబాద్:** రాష్ట్రంలోని ఐటీఐ కళాశాలలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్‌తో ఎంవోయూ కుదుర్చుకుంది. శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో అధికారులు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉపాధి శిక్షణ శాఖ స్పెషల్ సీఎస్ రాణి కుముదిని, టాటా టెక్నాలజీస్ ప్రెసిడెంట్ పవన్ భగేరియాతో పాటు ఇతర ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు, ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతరముందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ అంతరాన్ని తగ్గించి యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు చెప్పారు.

# కారు..కొడవలి!

(మొదటి పేజీ తరువాయి)

లెఫ్ట్ పార్టీలు నిర్ణయించాయి. అయితే సీట్ల విషయంలో తలెత్తిన వివాదం కారణంగా సీపీఎం ఒంటరిగానే 19 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసింది. సీపీఐ మాత్రం కాంగ్రెస్‌తో జతకట్టింది. ఒకే ఒక్క స్థానం కొత్తగూడెంలో పోటీ చేసి గెలిచింది. దీంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలని సీపీఐ నిర్ణయించుకోగా, ఇండియా కూటమి దృష్ట్యా సీపీఎం కూడా సుముఖంగానే ఉంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటామని, చెరో స్థానం ఇస్తే చాలని కూడా రెండు పార్టీలు ఎప్పుడో ప్రకటించాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఈ విషయం పట్టించుకోలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా చివరివరకు పొత్తుపై తేల్చకుండా నాన్చారని, దాని వల్ల తాము నష్టపోయామని సీపీఎం వర్గాలు అంటున్నాయి. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితే రావడంతో సీపీఎంతో పాటు సీపీఐ కూడా గుర్రుగా ఉన్నట్టు సమాచారం. అధికారంలోకి వచ్చాక తమ అవసరం లేదన్నట్లుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కమ్యూనిస్టు వర్గాలు ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది.

### విజయన్‌పై రేవంత్‌రెడ్డి విమర్శలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల కేరళ వెళ్లారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. విజయన్ హైదరాబాద్ వచ్చి న సందర్భంగా ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవడాన్ని, కేంద్రంలోని బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన సభలో కేసీఆర్ ఆహ్వానం మేరకు పాల్గొనడాన్ని రేవంత్ తప్పుపట్టారు. ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతిపరుడని, ఆయనను కలిసిన విజ యన్ కూడా అవినీతిపరుడని, అందుకే కేసీఆర్‌ను కలిశారంటూ నోరు పారేసుకున్నారు. ఈ వ్యాఖ్య లపై సీపీఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రేవంత్ వ్యాఖ్యలు బాధ్యతారహితమని పేర్కొంటూ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఏకంగా ఒక ప్రకటనే విడుదల చేశారు. 'ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మరొక రాష్ట్రానికి వెళ్ళినప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం సంప్రదాయమన్న విషయం రేవంత్‌రెడ్డికి తెలియదా? కేంద్ర ప్రభుత్వ విధానాల మీద పోరాడే క్రమంలో కేసీఆర్ ఆహ్వానం మేరకు సభలో పాల్గొని విజయన్ ఏమి మాట్లాడారో సీఎం మరచిపోవడం ఆశ్చర్యకరం. దేశ రాజకీయాల్లో ప్రస్తుతం సీపీఎం పాత్ర ఏమిటో కూడా మరచిపోయి, బాధ్యత మరచి, తప్పుడు ఆరోపణలు చేశారు..' అంటూ ఘాటుగా ధ్వజమెత్తారు. కాగా అప్పట్నుంచే వామపక్షాలు కాంగ్రెస్‌పై వామపక్షాలు ఒకింత అసహనంతో ఉన్నాయి. ప్రధాని మోదీని ప్రశంసించిన సీఎం ఇది చాలదన్నట్టు ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రానికి వచ్చినప్పుడు సీఎం రేవంత్ ఆయనతో కలిసి సభలో పాల్గొనడం, అంతేకాకుండా ప్రధానిని ప్రశంసిస్తూ మాట్లాడటం, పెద్దన్న మోదీ అంటూ సంబోధించడాన్ని కామ్రేడ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మధ్య మంచి సంబంధాలు ఉండొచ్చు కానీ రాజకీయ విభేదాలు మరిచి పొగడడం ఎంతవరకు సమంజసం అని అంటున్నారు. తమతో పాటు బీజేపీతో ప్రధానంగా పోరాడేది కాంగ్రెస్ పార్టీయేనన్న విషయాన్ని మరిచి రేవంత్‌రెడ్డి వ్యవహరించారని కమ్యూనిస్టులు అంటున్నారు. రేవంత్‌రెడ్డి సైతం బీజేపీపై గట్టిగా పోరాడాల్సింది పోయి మెతక వైఖరితో ఉన్నారని భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నీ పరిగణనలోకి తీసుకుని బీఆర్ఎస్‌తో కలిసి వెళ్లే ఆలోచనలో లెఫ్ట్ పార్టీలు ఉన్నట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మునుగోడు ఉప ఎన్నికలో కూడా ఈ మూడు పార్టీల శ్రేణులు కలిసి పనిచేసిన విషయాన్ని కొందరు నేతలు గుర్తు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ టెంపరరీ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను ఖండించారు. శనివారం భట్టి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు.

**జీరో బిల్లు రాకుంటే మళ్లీ దరఖాస్తు..:** నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుతూ, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉండి, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారు కరెంట్ బిల్లు వచ్చినా కట్టాల్సిన అవసరం లేదని భట్టి చెప్పారు. అలాంటి వారిని బిల్లు కట్టాల్సిందిగా సిబ్బంది ఏమీ వేధించబోరన్నారు. వారు మళ్లీ ఎంపీడీవో, మున్సిపల్, జీహెచ్ఎంసీ కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులు సమర్పించాలని, తర్వాత ఈఆర్వో (ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాల)లో ఆ వివరాలు అందించాలని సూచించారు. ఈ వివరాలను పరిశీలించి, జీరో బిల్లులు జారీ చేస్తామని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 40,33,702 కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేశామన్నారు. గృహజ్యోతి లబ్ధిదారుల ఎంపిక నిరంతరంగా జరుగుతుందని, కొత్త రేషన్‌కార్డుల జారీ తర్వాత అర్హులకు ఈ పథకం వర్తింపజేస్తామని తెలిపారు.

**కచ్చితంగా ఒకటో తేదీన జీతాలు ఇస్తాం:** భవిష్యత్తులో కూడా కచ్చితంగా ఒకటో తేదీన ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు ఇస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసి, రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**యాదాద్రి, భద్రాద్రి.. కాళేశ్వరం లాంటివే..:** యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాలు కాళేశ్వరం పథకం వంటివేనని.. ఉత్పత్తయ్యే విద్యుత్ తెలంగాణకు భారంగా మారుతుందని భట్టి ఆందోళన వ్యక్తం చేశారు.

### కొండలు, గుట్టలకు రైతుబంధు ఇవ్వలేం

సాగు చేయకపోయినా కొండలు, గుట్టలున్న భూములకు గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందని, ఇకపై అలా ఇచ్చేది లేదని భట్టి విక్రమా ర్క స్పష్టం చేశారు. సాగు చేసే రైతులకే ఈ పథకం కింద సహాయం అందుతుందని, సాగు ను ప్రోత్సహించడమే రైతు భరోసా లక్ష్యమని వివరించారు. ఇందిరాక్రాంతి పథం కింద వచ్చే ఐదేళ్లలో పొదుపు సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నా మని చెప్పారు. ఈనెల 12న వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేస్తామన్నారు.

# నేడు బీజేపీ రెండో జాబితా?

### పెండింగ్ 8 ఎంపీ సీట్లపై కమలనాథుల కసరత్తు

### ఖమ్మం సీటుకు జలగం వెంకటరావు పేరు పరిశీలన

**హైదరాబాద్:** బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల మలి జాబితా ఖరారు కసరత్తు ఊపందుకుంది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకుగాను ఇప్పటికే 9 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మిగిలిన 8 సీట్లకు సంబంధించి ఆదివారం రెండో జాబితాను ప్రకటించే అవకాశాలున్నాయి. ఢిల్లీలో జరిగే పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న 8 సీట్లలో కొన్నింటికి అభ్యర్థులను ప్రకటించ వచ్చునని పార్టీ వర్గాల సమాచారం.

**జలగం భేటీలు కొలిక్కి వచ్చేనా:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు శుక్రవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం, బీజేపీ నేత కిరణ్‌కుమార్‌రెడ్డితో కలవగా, శనివారం బీజేపీ చేరికల కమిటీ కన్వీనర్ పొంగులేటి సుధాకర్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ భేటీల్లో పార్టీలో చేరికతో పాటు ఖమ్మం నుంచి పోటీ విషయంలో త్వరలోనే తన నిర్ణయం ప్రకటిస్తామని వెంకటరావు తెలియజేసినట్లు సమాచారం. ఖమ్మం లోక్‌సభ సీట్లో వెంకటరావును నిలిపే దిశగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సైతం చర్చలు జరిపినట్టు పార్టీ నాయకులు చెప్తున్నారు. మాజీ సీఎం జలగం వెంగళరావు కుమారుడిగా వెంకటరావుకు గుర్తింపు ఉందని.. దీనికితోడు వెలమ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిగా, గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంతో ఎంపీగా పోటీ చేయిస్తే లాభిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక మహబూబాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీకి బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాంనాయక్ పేరు బీజేపీ పెద్దల పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది.

# అప్పుడేం జరిగిందో చెప్పండి

### 'కాళేశ్వరం' ఇంజినీర్లపై ఎన్డీఎస్ఏ కమిటీ ప్రశ్నల వర్షం

### సరైన సమాధానం ఇవ్వని వారిపై అసహనం



**హైదరాబాద్:** 'కాళేశ్వరం' పునాది పనుల సమయంలో ఏమేం పరిశీలించారు.. అవన్నీ రికార్డుల్లో నమోదు చేశారా? క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు.. నిర్మాణసంస్థ వారు చేసిన దానికి సరే అనడమేనా లేక మీరేదైనా కార్యాచరణ అమలు చేశారా? బ్యారేజీల్లో బ్లాకుల వారీగా ఏపని ఎప్పుడు ప్రారంభమైంది, ఎప్పుడు పూర్తయింది, అప్పుడేం జరిగిందో వివరంగా చెప్పాలనడంతో పాటు సంబంధిత రికార్డులను కూడా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల బృందం ఇంజినీర్లను కోరింది. అసిస్టెంట్ ఇంజినీర్ నుంచి చీఫ్ ఇంజినీర్ వరకు అందరిపైనా ప్రశ్నల వర్షం కురిపించింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, పియర్లు దెబ్బతినడంతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీకి గల కారణాలను తెలుసుకొనేందుకు కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ శనివారం హైదరాబాద్ లోని జలసౌధలో ఇంజినీర్లు, గుత్తేదారుల నుంచి వివరాలు సేకరించింది. పలు రికార్డులు, సమాచారం ఇవ్వాలని గట్టిగా కోరింది. గురు, శుక్రవారాల్లో మూడు బ్యారేజీలను కమిటీ పరిశీలించగా.. శనివారం హైదరాబాద్‌లోని జలసౌధలో సమావేశం నిర్వహించింది. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ పాల్గొన్నారు. ఇంజినీర్లతో కమిటీ వ్యక్తిగతంగా మాట్లాడింది. వారి నుంచి వివిధ అంశాలకు సంబంధించి పత్రాలను సేకరించి.. వాటన్నింటిపైనా సంతకాలు తీసుకుంది. దాదాపు మూడు బస్తాల పరిమాణంలో పత్రాలు ఉండగా.. వాటిని దిల్లీకి పంపాలంటూ నీటిపారుదల శాఖకు సూచించింది. సమయాభావంతో మరికొన్ని విభాగాలతో కమిటీ భేటీ కాలేకపోయింది. సాయంత్రం దిల్లీకి తిరిగి వెళ్లింది.

**మేడిగడ్డపై రికార్డులు ఇవ్వండి:** మేడిగడ్డ నిర్మాణానికి అనుసరించిన పద్ధతులు, బోర్‌వెల్ డేటా ఎలా తీశారు, దాన్నెవరు విశ్లేషించారు, పునాదులకు సంబంధించి ఏం పరీక్షలు జరిపారు.. ఫలితాలెలా వచ్చాయన్నది ఇంజినీర్లను కమిటీ అడిగినట్లు తెలిసింది. 2016 నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు పలు వివరాలను, రికార్డులను అడగడంతో కొందరు ఇంజినీర్లు నీళ్లు నమిలినట్లు సమాచారం. వారు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో పాటు దాటవేత ధోరణి అవలంబించడంతో చంద్రశేఖర్ అయ్యర్ పలుమార్లు అసహనం వ్యక్తం చేశారు. మేడిగడ్డలో పునాదుల దశ నుంచి వరుసగా పనిచేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఓంకార్‌సింగ్, రమణారెడ్డి, తిరుపతిరావు, ఎస్ఈగా పనిచేసిన ప్రస్తుత ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డితో పాటు అప్పటినుంచి పనిచేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లందరినీ కమిటీ ప్రశ్నించింది. తొలుత చీఫ్ ఇంజినీర్‌గా, ఇటీవలవరకు ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా పనిచేసి కీలకంగా వ్యవహరించిన వెంకటేశ్వర్లు హాజరుకాలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. డిజైన్లు ఇలా చేయాలని ఎవరు చెప్పారు, అసలు డిజైన్లు ఏమిటి, తర్వాత మార్పులను ఎందుకు చేపట్టాల్సి వచ్చింది, చేశాక ఎవరి అనుమతి తీసుకొన్నారు.. తదితర వివరాలను రాబట్టింది. 2019 నుంచి నిర్వహణ విషయంలో ఏం చర్యలు తీసుకొన్నారని ప్రశ్నించినట్లు సమాచారం. బ్యారేజీలను నిర్మించిన ఎల్అండ్‌టీ, ఆఫ్కాన్స్, నవయుగ నిర్మాణ సంస్థలతో చర్చించింది.

# బడాబాబులకు రోడ్డు.. సామాన్యుల కంట్లో దుమ్ము

### శివబాలక్రిష్ణ అక్రమాలతో ప్రజలకు రోడ్డు కష్టాలు

### మణికొండలో వంద అడుగుల వెడల్పున రోడ్ల నిర్మాణం

### మూడు రియల్టీ ప్రాజెక్టుల కోసం 50 వేలమందికి యాతన

### పైప్ లైన్ రోడ్డుతో కలపకపోవడంతో నానా ఇబ్బంది



రాజేంద్రనగర్ మార్చి 9( వాయిస్ టుడే ): ఇప్పుడు హైదరాబాద్ లో మణికొండ ప్రాంతం అంటే.. బంగారంతో సమానం. సామాన్యుల నుంచి ఐటీ ప్రొఫెషనల్స్ వరకు.. సినీ తారల నుంచి రాజకీయ నాయకుల వరకు.. వ్యాపారుల నుంచి ప్రముఖుల వరకు..అందరికీ ఇష్టమైన ప్రాంతం. అలాంటిచోట మూడు రియల్ ఎస్టేట్ సంస్థల కోసం ఓ అధికారి సాగించిన దందా 50 వేల మంది ప్రజలకు నిత్య నరకం చూపుతోంది. ల్యాంకో సర్కిల్ నుంచి పుప్పాలగూడ పైపు లైన్ రోడ్డును కలుపుతూ నిర్మించిన 100 అడుగుల రోడ్డును బీరప్ప దేవాలయంతో ఆపేయడంతో ట్రాఫిక్ కష్టాలు చెప్పనలవి కానంతగా పెరిగాయి. వాహనదారులంతా స్థానిక సాయి చంద్ర కాలనీ లోనీ 30 అడుగుల రోడ్డుపైకి వచ్చేస్తున్నారు. దీంతో ఈ రోడ్డుపై ఒత్తిడి పడి.. నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. వాహనాల నుంచి వచ్చే దుమ్ముధూళితో స్థానిక ప్రజల ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. అయినా, వీటిని పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. బీఆర్ఏ్ నుంచి స్కైలా వరకు ట్రాఫిక్, దుమ్ము ప్రభావం తీవ్రంగా ఉందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

#### రోడ్డు ఎందుకు ఆగింది చెప్మా?

మణికొండ వినాయక నగర్ కాలనీ మీదుగా బీఆర్ఏ్ రోడ్డును కలుపుతూ వేసిన 120 అడుగుల రోడ్డు చివరి దశలో ఆగిపోయింది. ఇది కూడా ట్రాఫిక్ కష్టాలకు మరో కారణంగా నిలుస్తోంది. అసలు దీనిని అర్ధంతరంగా ఎందుకు నిలిపివేశారో దేవుడికే ఎరుక అన్నట్లుంది. సంబంధిత అధికారులు స్పందించి ముగింపు దశలో ఉన్న పెద్ద రోడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

#### వంద అడుగుల రోడ్డు కాళ్లముందుకు వచ్చేలా..

సామాన్యులు ఉండే కాలనీలో రోడ్డు వేయాలంటే ప్రభుత్వం, అధికారులను పలుసార్లు కలిస్తే కానీ.. పని కాదు. అయితే, హెచ్ఎండీఏ టౌన్ ప్లానింగ్ మాజీ డైరెక్టర్, రెరా మాజీ కార్యదర్శి శివబాలక్రిష్ణ మాయాజాలంతో మూడు రియల్టీ సంస్థలు రూ.80 కోట్లతో రోడ్డు వేయించేసుకున్నాయి. ఇటీవల అవినీతి కేసులో శివబాలక్రిష్ణ అరెస్టు నేపథ్యంలో ఆయన లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మణికొండలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దల భాగస్వామ్యంతో ఓ గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణమైంది. దానికి పొరుగునే మరో రెండు భారీ ప్రాజెక్టులకు అనుమతులు రావాలంటే వంద అడుగుల రోడ్డు అవసరం. దీంతో కొండలను తవ్వి ఈ రోడ్డు వేశారు. కానీ, ట్రాఫిక్ కష్టాలు తీరడం కాకుండా రెట్టింపు అయ్యాయి. ప్రధాన కారణం.. మణికొండలోని ప్రధాన రహదారి అయిన పైల్ లైన్ రోడ్డుతో కలపకపోవడమే.

#### మూడు ప్రాజెక్టులకేనా రోడ్డు?

కొండను తవ్వి రోడ్డు నిర్మించినది మూడు రియల్టీ ప్రాజెక్టులకేనా? అంటే. దీనికి ఔనవే చెప్పాలి. ఔటర్ రింగ్ రోడ్ సర్వీసు రోడ్ నుంచి ఈ మూడు ప్రాజెక్టులకు రోడ్డు మార్గం కల్పించడమే ఉద్దేశంగా కనిపిస్తోంది. మణికొండ ట్రాఫిక్ తీర్చేందుకు వ్యూహాత్మక రోడ్డు డెవలప్ మెంట్ ప్రణాళిక కింద వంద అడుగుల రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాదు.. మూడు భారీ ప్రాజెక్టుల కోసం కనెక్టింగ్ రోడ్లనూ ప్లాన్ చేశారు. ఏ ఇబ్బందీ రాకుండా వంద అడుగుల రోడ్డును అనేక వంకర్లు కూడా తిప్పారు. తీరా చూస్తే.. ఆ రోడ్డు మూడు ప్రాజెక్టుల చుట్టూనే తిరిగింది. హెచ్ఎండీఏ డైరెక్టర్ గా ఉన్న సమయంలో శివ బాలక్రిష్ణ అనుమతులు ఇచ్చారు.

#### అది రోడ్డు కాదు.. అవినీతికి రాబందు

వంద అడుగుల రోడ్డు నిర్మాణం సరే.. కానీ, దానిని బడా బాబుల లబ్ధి కోసమే వేశారనేది స్పష్టమవుతోంది. మణికొండ ప్రధాన రోడ్డుకు దానిని అనుసంధానం చేయకపోవడంతో వాహనదారులు గల్లీలు గల్లీలు తిరుగుతూ ప్రధాన రోడ్డుకు రావాల్సి వస్తోంది. మరోవైపు వంద అడుగుల రోడ్డు వేయించుకున్న రియల్టీ సంస్థలు దానిని తమ ప్రాజెక్టుల వరకు వచ్చేలా చూసుకున్నాయి. ఫ్లాట్స్ కు ఎక్కువ ధర వచ్చేందుకే ఇలా చేశాయి. దీనికి శివబాలిక్రిష్ణ పూర్తి అండదండలు అందించినట్లు స్పష్టమవుతోంది.

#### పెద్ద ప్రాజెక్టులేనా.. ? సామాన్యుల కష్టాలు పట్టవా..?

మణికొండ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు కనెక్టింగ్ రోడ్లు నిర్మించాలి. ల్యాంకో హిల్స్ నుంచి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వరకు 100 అడుగుల రోడ్డు ప్రతిపాదించారు. ల్యాంకో హిల్స్ నుంచి అల్కాపురి వరకు మరో 6 కి.మీ. నిర్మాణం జరగాల్సి ఉంది. హిల్స్ నుంచి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ కు వెళ్లే రోడ్డు నుంచే ఒకచోట పైప్ లైన్ రోడ్ కు లింకు రోడ్డు నిర్మాణానికి రూ.80 కోట్లు ఖర్చు చేశారు. రూ.2-3 కోట్లు ఖర్చు చేస్తే పూర్తయ్యేదే.. కానీ ఏడాదిన్నరగా పెండింగ్ లో పెట్టారు. కారణం.. డబ్బు లేక కాదు.. అక్కడ పెద్ద ప్రాజెక్టులు ఏవీ లేకపోవడమే కారణంగా స్పష్టం అవుతోంది. హెచ్ఎండీఏ అధికారులకు ముడుపులు రావు కాబట్టి పట్టించుకోలేదు. కేవలం 50 మీటర్ల స్థలం సేకరిస్తే.. సరిపోయే పనిని కూడా విస్మరిస్తున్నారు.

#### 100 అడుగుల రోడ్ ట్రాఫిక్.. 30 అడుగుల రోడ్డుపై..



వంద అడుగుల రోడ్డు ట్రాఫిక్ కేవలం ఓ కాలనీలోని 30 అడుగుల రోడ్డుపై పడుతోంది. ఈ ప్రాంతంలో నివసించేవారికి నరకం చూపుతోంది. చిన్న రోడ్డు ద్వారా పైప్ లైన్ రోడ్డును కలుస్తుండడమే దీనికి కారణం. 30 అడుగుల రోడ్డు దారుణంగా దెబ్బతిన్నది. ఏడాది నుంచి నిర్మాణం నిలిపివేశారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– ఎ.శ్రీనివాసరావు, సాయిచంద్ర కాలనీ, పుప్పాలగూడ, మణికొండ



ఉన్న ప్లాన్ ప్రకారం ఎందుకు 100 అడుగుల రోడ్డు పూర్తి కాలేదని హెచ్ ఆర్ డి సి ఎల్ అధికారులను అడగడం జరిగింది వారి ఇంజనీర్లు ఇచ్చిన సమాధానం మాకు హెచ్ఎండిఏ వారు ల్యాండ్ ఎక్విజేషన్ చేసి ఇస్తే అంతవరకు రోడ్డు పూర్తి చేసాము అని చెప్పారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలి.

– స్థానిక కౌన్సిలర్ సంగం శ్వేత కిరణ్ కుమార్

## గ్రామీణ ప్రాంతాల్లో జాతర మహోత్సవాలు ఆధ్యాత్మిక చింతన వైపు ప్రజలను మళ్లీసాయి

### కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో నిర్వహించిన జాతర మహోత్సవంలో పాల్గొని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి పూజలు నిర్వహించారు, గ్రామాల్లో జాతర పండుగలా నిర్వహించుకుని అందరూ ఒకచోట చేరడంతో ఆహ్లాదకర వాతావరణం చోటు చేసుకుంటుంది అన్నారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా స్వామివారు చూడాలని ఆయన కోరినట్లు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీద, బడుగు బలహీన వర్గాల వారికి సరైన న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు ఆరు పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, పూర్తిస్థాయిలో అమలవుతాయని ధీమా వ్యక్తం చేశారు జాతర నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ జనాబాయి, నరేష్, మహేందర్ రెడ్డి,మహేష్, ప్రతాప్ రెడ్డి,సత్యా నారాయణ యాదవ్, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్ యాదవ్,నర్సింలు యాదవ్, మహేందర్ యాదవ్, గ్రామ పెద్దలు, ప్రజలు, జాతర నిర్వాహకులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

## నల్లగండ్ల సోమేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



శేరిలింగంపల్లి : మార్చి 9(వాయిస్ టుడే) గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని సోమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆ పరమేశ్వరునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతకు, అచంచల విశ్వాసానికి, త్యాగానికి ప్రతీకగా ఉపవాస ధీక్షలతో, జాగారాలతో శివరాత్రి పండుగను హిందువులు జరుపుకుంటారని, తెలంగాణ ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఆ మహాశివుడు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని జగదీశ్వర్ గౌడ్ ఆ పరమేశ్వరుడిని వేడుకున్నానన్నారు.

# తెలంగాణ ద్రోహులు బిఆర్ఎస్ నాయకులే..

### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్ర



కూకట్ పల్లి : మార్చి 9(వాయిస్ టుడే) తెలంగాణ ద్రోహి శేరి సతీష్ రెడ్డి కానే కాదని అసలైన ద్రోహులు స్థానిక ఎమ్మెల్యే అతని అనుచరులు సతీష్ అరోరా మందడి శ్రీనివాసరావు లేనని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్ర పేర్కొన్నారు. స్థానిక కూకట్పల్లి ఎమ్మెల్యే తెలంగాణలో పుట్టినా పొద్దున లేస్తే అంధ్ర జపం చేస్తారని బొట్టు విష్ణు ఒక బ్రోకర్ అని మండిపడ్డారు. బొట్టు విష్ణు ను నమ్మి తెలంగాణ ఉద్యమం సమయంలో వాళ్లకి పెద్దరికం ఇస్తే ఉద్యమం పేరు చెప్పుకొని రోజు రాత్రి మందు విందు ఖర్చులకు పైసలు వసూలు చేసి పబ్బం గడుపుకున్నాడని ఆరోపించారు. శేరి సతీష్ రెడ్డి పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీలో ఉండి నికార్సయిన తెలంగాణ ఉద్యమ పోరాటం చేశారన్నారు. అప్పుడు మీ ఎమ్మెల్యే కృష్ణా రావు, సతీష్ అరోరా సీమాంధ్ర, ఉమ్మడి రాష్ట్రం జపం చేశారని గుర్తు చేశారు. ఈ బొట్టు విష్ణు చేసిన బ్రోకర్ పనులకు అప్పటి ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ కార్యకర్తలు భరించలేక వాడి మీద దాడి చేశారని ఈ సందర్భంగా రాజేంద్ర గుర్తుచేశారు. అప్పట్లో బొట్టు విష్ణు ప్రాణం పోయినంత పని అయ్యిందని ఈ విషయం కూకట్ పల్లి ప్రాంత వాసులందరికీ తెలుసునని, అప్పట్లో బొట్టు విష్ణు కి మా వర్గం వారు అండగా నిలబడి తప్పు చేశామని తర్వాత చాలా మంది ప్రజలు అభిప్రాయ పడ్డారన్నారు. ఇక టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విష్ణు వసూళ్ల లీలలు మామూలు విషయం కాదని తినడానికి తిండి లేని స్థాయి నుంచి నేడు రూ. 50 వేలు ఖర్చు చేసే స్థాయికి వచ్చాడని ఇంత సంపాదన ఎక్కడినుండి వచ్చిందని ప్రశ్నించారు.? నియోజకవర్గం మాత్రమే కాకుండా గ్రేటర్ హైదరాబాద్ లో ఎక్కడ అక్రమ కట్టడాలు కడితే అక్కడవాలి సదరు బిల్డర్ ని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేశాడనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. అంతే కాకుండా వీడికి జీవితాన్ని ఇచ్చిన గొట్టుముక్కుల వెంకటేశ్వర్ రావు దగ్గర 36 లక్షలు తీసుకొని మోసం చేశాడని బైట ప్రచారం కూడా ఉందన్నారు. సతీష్ అరోరా అనే వ్యక్తి పూర్తి అండదండలు బొట్టు విష్ణుకు పుష్కలంగా ఉన్నాయని, ఆయనకు పర్సెంటేజ్ ఇచ్చి ఒక్కో అక్రమ నిర్మాణం మీద 5 నుండి 20 లక్షలు వసూలు చేశారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయని స్పష్టం చేశారు. బండి రమేష్ ని ఆంధ్ర నాయకుడని అంటున్నారనీ మరి ఎమ్మెల్యే కృష్ణా రావు ఆంధ్ర కాదా.? పక్కన ఉన్న లింగంపల్లి ఎమ్మెల్యే, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆంధ్ర కాదా.? ఎమ్మెల్యే చుట్టూ ఆంధ్ర వారే కదా ఉండేదన్నారు. మీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొత్తం ఆంధ్రా వారి కాళ్ల మీద పడి రాజకీయాలు చేసింది మరిచి పోయారా.? మీ ఎమ్మెల్యే కే పి హెచ్ బీ లో వాకింగ్ ట్రాక్ ఇండోర్ స్టేడియం, స్కేటింగ్ రింగ్స్, పార్కులు, ఇలా అన్నీ పౌర సదుపాయాలు ఆంధ్రా వారు అధికంగా ఉన్న కే పి హెచ్ బీ కాలనీ లో కల్పించిన సంగతి మరిచి పోయారా? అన్నారు. బండి రమేష్ ఒక పెద్ద వ్యాపారవేత్త నిజాయితీ గల వ్యక్తి, సొంతంగా కష్టపడి ఎలాంటి ఆరోపణ లేకుండా కష్టపడి కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యం ఏరేపర్చుకొని ప్రభుత్వానికి పన్ను కడుతూ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు తప్ప మీ లాగ చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జా చేయలేదన్నారు. సతీష్ రెడ్డి అన్న మాట్లాడితే, గత పది సంవత్సరాలుగా వార్తల్లో లేని ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. అధికారంలో లేడు కాబట్టి రాజకీయాలు మానేసి సొంత వ్యాపారం చేసుకుంటూ ఈ పదేండ్ల కాలం ఎల్లదీసాడు కానీ ఎక్కడా ఎప్పుడూ ఎవరి మీద దౌర్జన్యం చేయలేదన్నారు. అందుకు నేనే సాక్షినని టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఒక విషయంలో పాటిమీది జగన్ ఆయన దెగ్గర్కి పంపిస్తే అయన గుణం చూశానని పుట్టుకతో డబ్బుతో పుట్టిన శెరి సతీష్ రెడ్డి మీద ఇన్ని ఆరోపణలు చేసే బొట్టు విష్ణు, నువ్వు పుట్టుకతో పేద కుటుంబంలో పుట్టి ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయన్నారు. దొంగ ఉద్యమకారుడా, అక్రమ వసూళ్ల రాజా అని రాజేంద్ర తీవ్రంగా మండిపడ్డారు.

## పేకాటస్థావరంపై ఎస్.వో.టీ పోలీసుల దాడి

### 8 మంది అరెస్ట్.రూ.29వేల 300 స్వాదీనం

### బాచుపల్లి పీఎస్ పరిధిలో ఘటన

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 9) : గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాటశిబిరంపై బాలానగర్ ఎస్.వో.టీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఎనమిది మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న పోలీసులు వారి నుండి రూ.29వేల పైచిలుకు నగదుతో పాటు 8సెల్ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. అనంతరం బాచుపల్లి పోలీసులకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం... నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి పరిధిలోని నైనిటాల్ టవర్స్ లో పేకాటశిబిరం నిర్వహిస్తున్నట్లు బాలానగర్ ఎస్ఓటీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో శుక్రవారం అర్ధరాత్రి సదరు స్థావరంపై దాడులు నిర్వహించిన పోలీసులు పేకాట ఆడుతున్న 8 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి నుండి 8 సెల్ఫోన్లతో రూ. 29 వేల 300నగదును సీజ్ చేసి బాచుపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీ యువతకు అవకాశం ఇస్తూ రాబోయే రోజుల్లో యువ నాయకులకు పెద్దపీట వేయాలి

### భువనగిరి పార్లమెంటు టికెట్‌ను చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలి: ఓయుజెఏసి నేత నరేందర్ పవార్

సికింద్రాబాద్, ఫిబ్రవరి మార్చ్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ యువతకు అవకాశం ఇస్తూ రాబోయే రోజుల్లో యువ నాయకులకు పెద్దపీట వేయాలనీ, భువనగిరి పార్లమెంట్ టికెట్ ను పీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కేటాయించాలని ఓయూ జేఏసీ నేత నరేందర్ పవార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద అయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ పవార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో పార్టీ బలోపేతానికై అహర్నిశలు కృషిచేసిన నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అయనకు భువనగిరి పార్లమెంటు స్థానాన్ని కేటాయిస్తే 3 లక్షల మెజార్టీ దిశగా ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ తరపున ఏడు నియోజకవర్గాల్లో కష్టపడి గెలుపుకై కృషి చేస్తామని చెప్పారు. ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కిరణ్ కుమార్ రెడ్డి ఎల్లప్పుడూ కష్టపడుతూ పార్లమెంట్ పరిధిలో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఓయూ జెఏసి నాయకులు ప్రేమ్ సింగ్, సతీష్, ప్రవీణ్ శ్యామ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రసాయన పరిశ్రమంలో కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### ప్రభుత్వ ప్రైవేటు రంగంలో సంయుక్త ప్లాంట్ ఏర్పాటు

### కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాల్సిందే

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుతో పాటు కాలుష్య నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో 104.24 కోట్ల రూపాయల తో నిర్మించిన (కామన్ ఎఫెలుంట్ ట్రీట్మెంట్ ప్లాంట్) వ్యర్థ జలాల శుద్ధి కర్మాగారాన్ ను శనివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ లతో కలిసి ప్రారంభించారు. పాశమైలారం పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదాల నివారణ కోసం పారిశ్రామికవేత్తలు సొంతంగా ఏర్పాటు చేసిన 3 ఫైర్ స్టేషన్ లను ప్రభుత్వ ఆధీనంలో చేసుకొని అదనపు సిబ్బందిని నియమించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పారిశ్రామికవేత్తలు చేసిన విజ్ఞప్తికి రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, వివిధ పరిశ్రమల సహకారంతో పీపీపీ భాగస్వామ్యంతో నిర్మాణం, కాలుష్య నియంత్రణ మండలితో ఒప్పందం కుదుర్చుకున్న రాంకీ ప్రైవేట్ సంస్థ ఫార్మా, కెమికల్ రసాయనాలు తయారు చేసే సుమారు 60 రసాయన పరిశ్రమలకు రక్షణగా ఉంటుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పారిశ్రామిక విత్తనాలు పరిశ్రమల ఏర్పడుతోపాటు కాలుష్య నియంత్రణను సామాజిక బాధ్యతగా తీసుకొని కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, గౌతమ్ రెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, పి.మధుసూదన్, శ్యాంసుందర్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 50 వేల రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్ నగర్ కాలనీకి చెందిన ఎన్. శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 50 వేల రూపాయల ఎల్ఓసి నీ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 10 మార్చి, 2024

# సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి

**ఉపాధి హామీ పథకం 8 వారాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**రోజువారి కూలీ కూలి 800 ఇయ్యాలి.**

**వ్యవసాయ కార్మిక సంఘం ఏఐఏడబ్ల్యూయు డిమాండ్**



ఇబ్రహీంపట్నం: మార్చి9 (వాయిస్ టుడే) యాచారం మండల కేంద్రంలో శనివారం ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు 8 వారాల బిల్లులను వెంటనే విడుదల చేయాలి, రోజువారి కూలీ కూలి 800 రూపాయలు ఇయ్యాలి, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, జిల్లా అద్యక్షులు పి అంజయ్య జిల్లా కమిటీ సభ్యులు %జఒ% పుష్ప మట్లాడుతూ యాచారం గ్రామంలో 8 వారాల నుండి పనిచేస్తున్న 85 కూలీలకు నేటికి కులీ డబ్బులు రాక పోతే బ్రతికేది ఎట్లా, చట్ట ప్రకారం ప్రతి వార వారం కూలి డబ్బులు చెల్లించాలి, కానీ నేలలు గడిచిన రావడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కావాల్సికొని సకాలంలో డబ్బులు ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ పథకంలో ఉన్నా అవకాశాలను ఒక్కో కృటి తగ్గించి పొమ్మనాలేక పొగ పెడుతుంది. బిజెపి ప్రభుత్వం భవిషత్తులో ఉపాధి హామీ చట్టం తీసి వేయడం కోసం అనేక మార్పులు తెచ్చింది. గతంలో గ్రూపుల వారిగా మస్టర్ వచ్చేదప్పుడు, ఇప్పుడు అది తీసి వేయడం వలన, వారం వారం ఏ గ్రూపులో పేరు వస్తుందో అర్థం గానీ పరస్థితి ఏర్పడింది. ఎర్రటి ఎండలు వున్నందున, ఉదయం పూట మాత్రమే పని కల్పించాలన్నారు. ఉదయం పూట ఫోటో క్యాప్చర్ వుండటం వలన ఒకటి రెండు గంటలు లేటు ఐతుంది, కాబట్టి ఫోటో విధానం తీసి వేయాలి. పేస్లిప్పులు లేవు, గడ్డపారలు లేవు మంచి నీల్లకు బిల్లులు ఇయ్యక పోవడటం వలన కూలీల మీద అదనపు భారం పడుతుంది. కూలీలు పని ప్రదేశానికి పని ముట్లు తీసుకొని నడిచి పోవటం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా కూలీలను పని ప్రదేశం వరకు తీసుకపోవాలి, తీసుకురావాలి. పని ప్రదేశంలో కనిస సౌకర్యాలు మెడికల్ కిట్టు, నీళ్లు, నీడ కల్పించాలి. ధరకాస్తులు పెట్టిన ప్రతి కూలికి పని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం సభ్యత్వం నమోదు చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో రజియా, సాలమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు మోడీకి కృతజ్ఞతలు: పిట్ట శ్రీనివాస్ రావు



ఉప్పల్/సికింద్రాబాద్ మార్చి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ములుగు జిల్లా ప్రజల కోరిక మేరకు ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ మంజూరు , తాత్కాలిక క్యాంప్ కార్యాలయం ప్రారంభించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిజెపి లీగల్ సెల్ నాయకులు పిట్టా శ్రీనివాస్ రెడ్డి ధన్య వాదాలు తెలిపారు. 50 ఎకరాల భూమి సెంట్రల్ గిరిజన యూనివర్సిటీ కి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసిన (ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు క్లియరెన్స్) తరువాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సెంట్రల్ యూనివర్సిటీ భూమి పూజ , శంఖు స్థాపన చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలపడం పట్ల బీజేపీ లీగల్ సెల్ నాయకులు హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి హార్షం తెలిపారు. గిరిజన యూనివర్సిటీ లో గిరిజనులు , గిరిజనే తరులు విద్యార్థులు చదువు విద్యా బుద్దులు నేర్చుకుని ఉన్నత విద్యా ద్వారా గొప్ప ఉద్యోగ అవకాశాలు పొందాలని ములుగు జిల్లా విద్యా రంగంలో అగ్రగామిగా నిలవాలని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆశా బావం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా లో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు సహృదయ ములతో 1000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి ములుగు జిల్లా ప్రజల తరుపున పిట్టా శ్రీనివాసరెడ్డి, పిట్టా పార్థ సారధి రెడ్డి ధన్య వాదాలు తెలిపారు.



## రైతు కుటుంబాలను ఆదుకునేందుకు వివేకానంద సేవ సమితి ముందుకు రావడం అభినందనీయం

కూకట్పల్లి :మార్చి 9(వాయిస్ టుడే) కూకట్ పల్లి వివేకానంద సేవ సమితి చైర్మన్ సిహెచ్ హన్మంతరావు శనివారం తెలంగాణలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడానికి వారికీ ఆర్థిక సహాయం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు, శాంతా బయోటెక్నిక్స్ చైర్మన్ కెవి వరప్రసాద రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రైతు కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వివేకానంద సేవ సమితి చెర్మన్ హన్మంతరావు ను ఆయన అభినందిస్తు, ఇలాంటి కార్యక్రమం మున్ముందు రాకూడదని, ఎందుకంటే రైతులు ఇకముందు ఆత్మహత్యలు చేసుకోకూడదని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని చెప్పారు. మరియు వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో ప్రజలందరూ సహకరించాలని కోరారు. మరింత ప్రజలకు సేవ చేస్తామని, అనేక సంక్షేమ పథకం తీసుకొస్తామని ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## చెన్ను రవీందర్‌ను పరామర్శించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్పల్లి : మార్చి 9(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ చెన్ను రవీందర్ ఇటీవల ఆఫీసు నుంచి వస్తుండగా మార్గమధ్యంలో రోడ్లు వేస్తుండడంతో ప్రమాదవశాస్తు బండి అదుపుతప్పి తీవ్రంగా గాయపడినాడు. శనివారం రాఘవ ఎస్టేట్ లోని తన నివాసమునకు కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వెళ్లి పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. రవీందర్ ను పరామర్శించిన వారిలో జనసేన సీనియర్ నాయకులు కొల్లా శంకర్ , గడ్డం నాగరాజు కిషోర్ , కళింగ్ వెంకటరమణ, గంటల నాగభూషణం, పులగం సుబ్బు తదితరులు .



## చంద్రశేఖర్ రెడ్డిను కలిసిన యువజన కాంగ్రెస్

కూకట్పల్లి : మార్చి 9(వాయిస్ టుడే) యువజన కాంగ్రెస్ కుకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిషారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు, రాచమల్ల శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాంప్రకాష్ శర్మ ,సుశీల్ యాదవ్, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.



## బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం ఈదమ్మ పోచమ్మ దేవాలయం వద్ద శివరాత్రి జాగరణ గ్రాండ్ సక్సెస్

**బిజేఆర్ యూత్ ఆధ్వర్యంలో శివరాత్రి జాగరణ కార్యక్రమం**

**పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు యువత**

**ఉర్రూతలూగించిన ఆర్కెస్ట్రా భక్తి గీతాలు**

రాజేంద్రనగర్ మార్చి 09( వాయిస్ టుడే ): హిందువులు ఎంతో భక్తి శ్రద్ధలతో శివనామ స్మరణలతో ఉపవాస దీక్షలను చేపట్టి సాయంత్రం దేవాలయ చేరుకొని ఉపవాస దీక్షలను విరవింప చేసే పండుగ మహాశివరాత్రి. సాయంత్రం జాగరణ కార్యక్రమాలను ఆయా దేవాలయాల వద్ద ఎంతో ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ కోవలోనే సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం యువత మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాగరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జాగరణలో ఆర్కెస్ట్రా ఏర్పాటుచేసి భక్తి గీతాలను ఆలపిస్తూ ప్రతి ఒక్కరిని అబ్బురపరిచారు. బిజేఆర్ యువత ఉపవాస దీక్షలో ఉన్న ప్రతి ఒక్కరికి పండ్లు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం ఇలాగే ప్రతి పండుగలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే ఇచ్చిన వినతి మేరకు హెచ్ఎండి అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ ప్రాంతంలో చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని, అదేవిధంగా చెరువుల్లో గుర్రపు డెక్క సమస్య ఉందని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ కు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు.

## శాంతివనం పార్కులో అగ్ని ప్రమాదం!

**ఆకతాయిల చేష్టలె కారణం: సిబ్బంది... మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది**



వాయిస్ టుడే న్యూస్, మర్చి 09 మేడిపల్లి : మేడిపల్లి మండలం పీర్జాదిగూడ శాంతివనం పార్కులో ఆకతాయిల చేష్టలకు పార్కులో మంటలు చెలరేగాయి,స్తానికులు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం శనివారం మద్యాహ్నం పార్కులో ఓ వైపు మంటలు వ్యాపించాయని సిబ్బందికి సమాచారం రావడంతో వెంటనె ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో హుటా హుటానా ఫైర్ సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకుని మంటలు వ్యాపించకుండా అదుపు చెసారు, అకతాయిల చేష్టలతోనె మంటలు చెలరేగి ఉంటాయని కోందరు టికెట్ విషయంలో రోజు ఎవ్వరో ఓకరు తమతో గోడవలకు దిగుతున్నారని అందులో ఎవరో ఓకరి పనె అయ్యి ఉంటుందని సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కోద్ది ప్రాంతంలో మంటలు చెలరేగాయని వెంటనె ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చెసారాని అన్నారు. అధికారులు స్పందించి రాబోవు వెసవి కాలం దృష్టిలో ఉంచుకుని లోపల పక్షులు నివసిస్తున్నయి కావున మరల ఇలా కాకుండా కట్టుదిట్టమైనా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు. విచారించి అసలు కారకులపై చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

## మహాశివరాత్రి పురస్కరించుకుని ఆదర్శనగర్ కాలనీలో డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం సంతోషం

**ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ లో ముఖ్య అతిథులుగా పాల్గోని కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

మహా శివరాత్రి సందర్భంగా చిల్కానగర్ డివిజన్ ఆదర్శనగర్ కాలనీ నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ వీక్షించేందుకు చుట్టుపక్కల ఉన్న కాలనీ నుండి ప్రేక్షకులు, క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు చాలామంది వస్తారని ఈ కార్యక్రమాలను నిర్వహించిన రాజేష్ ముదిరాజ్ మిత్రబృందానికి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమాలకు ఎల్లవేళలా వారికి నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగం రెడ్డి,పాశికంటి నాగరాజ్, నల్లవెలి మహేందర్ ముదిరాజ్, శీరాములు, దండుగల శంకర్, గండికోట గణేష్, శ్రవణ్, అమర్, సత్యం,జగదీష్ ,రాజేష్, భాస్కరెడ్డి, ఫన్నీ ,హస్సన్, డేవిడ్,పి రమేష్ పాల్గొన్నారు.




రంగారెడ్డి జిల్లా ఎల్బీ నగర్ నియోజికవర్గం పరిధిలోని బైరామల్ గూడ అలేఖ్య టవర్స్ వద్ద నిర్మించిన స్కై ఫ్లైఓవర్ మరియు ఇతర కార్యక్రమాలలో శనివారం సాయంత్రం మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ..ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎంఎల్సీలు కార్పొరేటర్లు కాంగ్రేస్ నేతలు పాల్గొనడం జరిగింది.

# ఉప్పల్ నల్లచెరువులో 119 కోట్ల రూపాయలతో మురుగునీటి పారిశుద్ధ్య కేంద్రం ప్రారంభం

**:- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**చెరువు,కుంటలు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**భాగ్యనగరం అందంగా తీర్చిదిద్దేందుకే చెరువుకుంటల మరమ్మత్తులకు నిధుల మంజూరి.. సీఎం రేవంత్ రెడ్డి**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఇచ్చిన వినతి మేరకు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి**




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నల్లచెరువులో 119 కోట్ల రూపాయలతో మురుగునీటి పారిశుద్ధ్య కేంద్రం (సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాదులోని పలు ప్రాంతాలలో గల చెరువులలో వ్యర్థ పదార్థాలు చేరి, గుర్రపు డెక్కతో చెరువులన్నీ నిండిపోతున్నాయని,దీంతో దోమలు విపరీతమై భాగ్యనగర ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందుకుగాను చెరువులను పారిశుద్ధం చేసి మూసిలో వదిలేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉప్పల్లో ప్రాంతంలో గల సమస్యలన్నింటిపై సంపూర్ణ అవగాహన ఉందని తెలిపారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముందడుగు పడింది కాంగ్రెస్ హయాంలోనే అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు ఆ తరువాత అభివృద్ధిపైనే మా దృష్టని,అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని ఆయన అన్నారు. వచ్చే 25 ఏళ్లలో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లనున్నామన్నారు. వేగంగా సమస్యలు పరిష్కరించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామన్నారు.

చెరువులు, ప్రభుత్వ స్థలాల కబ్జా విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని, ఎంతటి పెద్దవారినైనా వదిలేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. చెరువుకుంటలకబ్జాలపై సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు . ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రికి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఉప్పల్ ప్రాంతంలో చెరువులు కబ్జాలకు గురవడం కాకుండా, అనేక చెరువుల్లో గుర్రపు డెక్క సమస్య ఉందని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు. అందుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ సమస్యలను ఎమ్మెల్యే దగ్గరి నుంచి రాత పూర్వకంగా తీసుకొని వెంటనే పరిష్కరించాలని హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా సరే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,మేయర్ విజయలక్ష్మి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## బొడ్రాయి చందాదారులకు బహుమతులు

### ఈనెల 11 నుండి రసీదుల స్వీకరణ

### కొల్లూరి యోగానంద్ వెల్లడి

వరంగల్. 09 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి ) గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగసాయ పేట బొడ్రాయి ఉత్సవాలకు చందాదారులుగా దాతలుగా ఆర్థిక సహాయాన్ని అందించిన వారికి బహుమతులు అందిస్తున్నట్లు రిషినంద్ ట్రస్ట్ మెమోరియల్ అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్ తెలిపారు. ఈ మేరకు శనివారం బహుమతులకు సంబంధించిన కరపత్రాలను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యోగానందు మాట్లాడుతూ బంగారం వెండి బిల్లలు తో పాటు ప్రమిదలు మంగళహారతులు అలాగే రాగి శంభులు పూల బుట్టలు అందిస్తున్నట్టు చెప్పారు. అయితే చందాదారులు ఎవరైతే ఉంటారో వారు తాము చందాలు చెల్లించిన రసీదు జిరాక్స్ అందించాలని కోరారు. ఒకవేళ చందా రసీదు లేకపోయినా ఎంత చందా ఇచ్చారు అని తెలుపుతూ వారి సెల్ నెంబరు పేరు తెల్ల కాగితం మీద రాసి ఇవ్వాలని కోరారు. అయితే ఈ ప్రక్రియ ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు కొనసాగుతుందని దీనికోసం మొత్తం ఏడు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు యోగానంద్ చెప్పారు. ఒకటి జనతాపరపతి సంఘం, 2 వినాయక పరపతి సంఘం 3 బజ్జూరి వీరేశం 4 శ్రీ సాయి నగర్ కాలనీ 5 శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం 6 రంగ సాయి పేట ఎల్లమ్మ దేవాలయం 7 తెలంగాణ కాలనీ ప్రాంతాలలో కౌంటర్లు ఏర్పాటు చేసిన సెంటర్లలో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. ఈ సదవకాశాన్ని చందాదారులు దాతలు సద్వినియోగం చేసుకొని ఈనెల 28న మహంకాళి దేవాలయం వద్ద తీసే డ్రా ద్వారా బహుమతులను పొందాలని యోగానంద్ వివరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి స్వరూప, బేల శ్యామ్, నలివెల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలి

### బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఓంకార్



తొర్రూరు మార్చి 9 వాయిస్ టుడే : బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని బీసీ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దొంతోజు ఓంకార్ పిలుపునిచ్చారు. శనివారం డివిజన్ కేంద్రంలోని స్థానిక జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బీసీ ఉద్యోగుల సంఘం నూతన డైరీలను ఆవిష్కరించి,సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓంకార్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించడానికి ఈ సంఘం ఏర్పడిందన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని క్రిమిలేయర్ ను వెంటనే రద్దు చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లో జరుగుతున్న నష్టాన్ని తమిళనాడు తరహాలో 50 శాతం పరిమితిని ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరివి సుధాకరా చారి, ఉల్లి విద్యాసాగర్ డివిజన్ బాధ్యులు పోలోజు శ్రీనివాస్, దాసరి చంద్రమౌళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య కళా సమాఖ్య ఆహ్వానిత నాటిక పోటీలు

### ఈనెల 11న ప్రారంభం, 15వరకు నాటిక ప్రదర్శనలు

తొర్రూర్ మార్చి 9 వాయిస్ టుడే : చైతన్య కళా సమాఖ్య ఆహ్వానిత నాటక పోటీలు, ప్రదర్శనలు జరుగుతాయని అధ్యక్ష కార్యదర్శులు మన్నూరి ఉమ సుంకరనేని పినాకపాణి లు తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన చైతన్య కళా సమాఖ్య కార్యవర్గ సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటక పోటీలు-2024 ఈనెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు మున్సిపాలిటీలోని గరుగు బావి వీధి లో గల చైతన్య కళా సమాఖ్య వేదిక పైన నిర్వహిస్తున్నమని,ఈ యొక్క పోటీలను స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్థారని తెలిపారు. .ఈ యొక్క పోటీలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని పేరొందిన రంగస్థలం కళాకారులు పాల్గొంటున్నారని ఈ యొక్క కార్యక్రమాలను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మన్నూరి ఉమ సుంకరనేని పినాకపాణి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ జినుగా సురేందర్ రెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్, మంగళపల్లి శ్రీనివాస్ సంయుక్తంగా తెలియజేశారు.

# విప్లవోద్యమంలో చిరస్మరణీయుడు కామ్రేడ్ రాయల రవన్న

**బికామ్రేడ్ రాయల రవన్న ఆశయాలను కొనసాగిద్దాం**

**-సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)**

**వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి**




వరంగల్ 09 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్మరణీయుడు కామ్రేడ్ రాయల రవన్న అలియాస్ సుభాష్ చంద్రబోస్ అని, ప్రజలంతా విప్లవోద్యమంలో భాగస్వాములై కామ్రేడ్ రవన్న ఆశయాలను కొనసాగించాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ పడమరకోట చమన్ లో సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల రవన్న అలియాస్ సుభాష్ చంద్రబోస్ 8వ వర్ధంతి సందర్భంగా రవన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలో తాడిత, పీడిత, ఆదివాసి ప్రజల రాజ్యం తీసుకురావాలని విప్లవోద్యమంలో 48 సంవత్సరాలుగా అజ్ఞాత దళనేతగా పనిచేస్తూ అనారోగ్యంతో ఎనిమిది సంవత్సరాల క్రితం అమరుడైనాడనీ గుర్తు చేశారు. దేశంలో పెట్టుబడి దారి భూస్వాముల దోపిడీ పీడన అణచివేతల నుండి ప్రజలను విముక్తి చేయడానికి, ఆదివాసీలకు భూమిపై హక్కు కల్పించడం కోసం అజ్ఞాతంలో ఉంటూ అనేక పోరాటాలు నిర్వహించిన వ్యక్తి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని, అడవి ఉద్యమాన్ని మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయం చేస్తూ విప్లవోద్యమ నిర్మాణ అభివృద్ధికి జీవితాంతం కృషిచేసిన గొప్ప విప్లవ రథసారధని తెలిపారు. ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా కుల మతోన్మాద ఫాసిస్టు పాలనను కొనసాగించటం వలన ప్రజల స్వేచ్ఛ, పౌరుల ప్రజాస్వామిక హక్కులు, దేశ లౌకిక వ్యవస్థ ప్రమాదంలో పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలంతా కామ్రేడ్ రాయల రవన్న ఆశయ సాధనకై విప్లవోద్యమంలో క్రియాశీలక భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పాణి, ఐ.ఎఫ్. టి.యు. జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కట్కూరి వెంకటస్వామి, రాజేందర్, గాడిపెల్లి ప్రవీణ్, రాజు, ల్యాదల్లఎల్లయ్య, చంటి, తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ పండుగ ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలి: ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రంజాన్ పండుగా ఏర్పాట్లకోరకు ముస్లిం మతపెద్దలతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం రొజు షైనిక్ పూరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ముస్లిమ్ మతపెద్దలు తో కలిసి రంజాన్ పండుగా ఏర్పాట్లగురించి ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే జిహెచ్ఎంసీ సంబందిత ఆధికారులుజలమండలి,శానిటేషన్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో వేంటనే మాట్లాడి రంజాన్ పండుగా ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చేయలని, సంబందిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు,ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ ఇంచార్జ్ ఎం కె. బద్రుద్దీన్,అలీమ్ ఎండి. రహీమ్,షరీఫ్ ,ఇమ్రోజ్ ఖాన్, ఎండి రఫీక్,నయీమ్,గౌష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.




## నిజాంపేట్ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ, భూక్రమణ కేసులు నమోదు





కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 9) : దళితులకు సంబందించిన భూములను ఆక్రమించడంతో పాటు వారిని కులంపేరుతో దూషించిన ఇద్దరు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులపై బాచుపల్లి పోలీస్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో భూకబ్జా కేసులు నమోదయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బాచుపల్లి మండలం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేట్లోని సర్వేనంబర్ 191లో తులసీ నర్సింహ, అతని కుటుంబసభ్యులు మొత్తం ముగ్గురు వ్యక్తులకు 60 గజాల చొప్పున మొత్తం 180 గజాల ఇంటిస్థలానికి గతంలోనే అప్పటి ప్రభుత్వం ఇండ్లపట్టాలను అందజేసింది. సదరు స్థలంలో చిన్న, చిన్న రూంలను నిర్మించిన నర్మింహ కుటుంబ సభ్యులు దాని చుట్టూ కాంపౌండ్ నిర్మించింది. ఈ క్రమంలో ఇటీవల సదరు స్థలంపై కన్నేసిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్రాజ్ యదవ్, 8వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి నర్సింహ నిర్మాణాలను తొలగించి రాత్రికి రాత్రే తమ ఆధీనంలోకి తీసుకుని చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేశారు. ఇది ఏమిటని ప్రశ్నించిన నర్సింహను అతని కుటుంబసభ్యులను ధన్రాజ్ యాదవ్, సురేష్ రెడ్డి కులం పేరుతో దూషించడంతో పాటు దిక్కున్న చోట చెప్పుకొమ్మని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో నర్సింహ శుక్రవారం పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ధన్రాజ్ యాదవ్, సురేష్ రెడ్డిలపై భూఆక్రమణతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## అమిత్ షా 'విజయసంకల్ప మహాసమ్మేళనం'లో పాల్గొనాలి



తొర్రూరు మార్చి 9, వాయిస్ టుడే : పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన పోలింగ్ బూత్ అధ్యక్షులు,ఆపై స్థాయి కార్యకర్తల 'విజయసంకల్ప మహాసమ్మేళనం' సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో మరోసారి మోడీ సర్కార్ లక్ష్యం తో ఈనెల 12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి కార్యకర్తల 'విజయసంకల్ప మహాసమ్మేళనం'ఏర్పాటు చేయడం జరిగింది అని , కేంద్ర హోంశాఖ మంత్రి వర్యులు అమిత్ షా గారు ముఖ్య అతిథిగా హాజరై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం పనిచేసే విధంగా దిశా నిర్దేశం చేస్తారు అని, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు, రాష్ట్ర, జిల్లా, మండల, పదాదికారులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ గారు ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ పై వంద రూపాయలు తగ్గించి మహిళలకు మోడీ కానుకగా అందించారు అని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేసి మూడో సారి అఖండ విజయం సాధించడం కోసం క్రృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు అలిసేరి రవిబాబు,రచ్చ కుమార్, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్,ఆర్ . రాజకుమార్,కాగు నవీన్,గంధం రాజు, పప్పుశెట్టి సంతోష్,నూకల నవీన్, నడిగడ్డ సందీప్, జగదీష్, శ్రీనాథ్, నాగేష్ నాయక్, హరీష్, తూర్పాటి రమేష్,బి.రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 10 మార్చి, 2024



## పార్టీ మారడంపై విమర్శించే అర్హత ఎవరికి లేదు

### ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరాం

### తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

తొర్రూరు మార్చి 9 వాయిస్ టుడే: పార్టీ మారడంపై విమర్శించే అర్హత ఎవరికి లేదని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తో కలిసి రామచంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న క్రమంలో పట్టణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరామని, పట్టణంలో 60 కోట్ల అభివృద్ధి పనులు పూర్తిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలవడంతో పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం వల్ల గత ప్రభుత్వంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి ప్రజలకు ఇచ్చిన హామీ నేరవేర్చడానికే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ గా పట్టణ ప్రజలకు అనేక అభివృద్ధి పనులపై హామీలు ఇవ్వడం జరిగిందని,ఆ హామీలు పూర్తి చేయడానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పదవులను అడ్డుపెట్టుకొని కమిషన్ల పేరుతో ఎవరు ఆర్థికంగా ఎదిగారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయంగా ఎవర్ని బొంద పెట్టాలో ప్రజలకు తెలుసన్నారు. ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ మారడం జరిగిందన్నారు.పార్టీకి, పదవులకు రాజీనామా చేయమనే హక్కు తొర్రూరు జెడ్పిటిసికి లేదన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, దొంగరి శంకర్, బచ్చలి లక్ష్మణ్,ముదసాని సురేష్, ధర్మారపు మహేందర్,జలగం వెంకన్న,బానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్, మార్చి 9, వాయిస్ టుడే : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం ఊపందుకుందని ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేవరుప్పల కొడకండ్ల మండలాలకు చెందిన వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్లతో పాటు దేవరుప్పుల మండల పరిధిలోని , పెద్దమదూరు గ్రామానికి చెందిన మండల మాజీ వైసీపీ మండల అధ్యక్షులు గొడిశాల చిన్న సోమయ్య, మాజీ ఎంపీటీసీ ఆకునూరి చిన్న ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం వార్డు సభ్యులు గొడిశాల వెంకన్న, జోగి యాదగిరి, పానుగంటి సోమయ్య సీనియర్ నాయకులు రుద్రోజ్ భాస్కర్ ల ఆధ్వర్యంలో 100 మంది నాయకులు టిఆర్ఎస్ పార్టీని వీడి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మేము చేపడుతున్న ఆపరేషన్ ఆకర్ష్ వైపు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు చూస్తున్నారని త్వరలోనే అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీల పథకానికి ఆకర్షితులమయ్యే పార్టీలో చేరుతున్నామని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం కల్పిస్తామని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని ఝాన్సీ రెడ్డి కోరారు.. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పార్లమెంట్ ప్రవాస యోజన

నర్సంపేట(వాయిస్ టుడే) భారతీయ జనతా పార్టీ నర్సంపేట రూరల్ మండల సమావేశం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , మండల ఇంచార్జ్ అంబాల రామ్ గోపాల్ గౌడ్ హాజరైనారు.ఈ సందర్భంగా చేరికల కమిటీ చైర్మన్ డా. రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ సూచనల మేరకు మండల సమావేశాలునిర్వహిస్తున్నామని,బూతు స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికలలో నర్సంపేట నియోజకవర్గంలో లక్ష ఓట్లు బీజేపీ కి వచ్చే దిశగా కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలనీ కార్యకర్తలకు సూచించారు. ఎల్బీ స్టేడియంలో ఈ నెల 12వ తేదీన జరుగు బూతు కమిటీల సమ్మేళనానికి అమిత్ షా వస్తున్నారని.. బూతు అధ్యక్షులు అందరూ సమ్మేళనానికి హాజరు కావాలని కోరారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయికి మన దేశం వెళ్లాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మరోసారీ నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేయాలనీ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బూతు అధ్యక్షులు కుంభం కుమార్ రెడ్డి, సుంకరి రవీందర్ రెడ్డి, నూనె కృష్ణ, వెల్దండి మార్కండేయ, కక్కెర్ల చరణ్, పోశాల దేవేందర్, గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు

### ఆహ్వానించిన ఎమ్మెల్యే రేవూరి



హనుమకొండ 09 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ పరకాల, నడికుడ, ఆత్మకూరు మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే మొల్గూరి బిక్షపతి తో పాటు ఆయా మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్త పాత అనే భేదం లేకుండా కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని కార్యకర్తలపై దాడులు చేసిన భయపెట్టిన కేసులు పెట్టిన భయపడకుండా కాపాడుకుంటూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎంతో కష్టపడ్డారని వారి సేవలను మర్చిపోనని అన్నారు. కొత్త, పాత వారి కలయికతో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పరకాల నియోజకవర్గంలోని 20వేలకు పైగా మెజార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలేని అన్నారు. నీళ్ల నిధులు నియమాకాల పేరుతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం పేరు తో వేల కోట్లు కేసిఆర్ కుటుంబం దోచుకున్నదని ఇవ్వకుండా కేసీఆర్ కుటుంబం దోచుకుని తిన్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలకుల వైఖరిని చూసి ప్రజలు అసహ్యించుకొని కసిగా పనిచేసి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీగా ఓడించారని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగింటిని అమలు చేయడం జరిగిందని మార్చి 11న ఇందిరమ్మ ఇండ్లు హామీని అమలు చసి పేదలకు సొంతింటి కల నెరవేర్చబోతున్నారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. కొత్తగా వచ్చిన నాయకులు కార్యకర్తలతో పాటు పాతవారు ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరాలు తెలుసుకొని పని చేస్తుందని నమ్మకాన్ని నాయకత్వం కల్పించాలని అధికారం పదవులు అడ్డుపెట్టుకొని ప్రజలను ఇబ్బంది చేసే ఎంతటిస్తాయి నాయకులైన పక్కకు పెట్టేందుకు ఉపేక్షించేది లేదని కొత్త పాత నాయకులు కార్యకర్తలు కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట (వాయిస్ టుడే) నర్సంపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన కీ.శే.తండా హరికృష్ణ మరణించగా చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవగహన క్యాంప్‌ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచో డా. గుండాల మురళీధర్



మహబూబాబాద్ 09 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రపంచంలో ఎయిడ్స్ పై జరుగుతున్నా ప్రచారాలలో భాగంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా ఉండాలని హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని మహబూబాబాద్ డిప్యూటీ డీఎంహెచో డా. గుండాల మురళీధర్ అన్నారు. సంపూర్ణ సురక్ష కేంద్రం జిల్లా ప్రధాన ఆసుపత్రి మహబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు మూడురోజుల పాటు కురవి మండల కేంద్రంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కురవి వీరభద్రస్వామి సన్నిధిలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన శిభిరం పెట్టారు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్వప్నమాధురి తో కలిసి డిప్యూటీ డీఎంహెచో మురళీధర్ సందర్శించారు. భక్తులకు కరపత్రాలు పంచుతూ కళాబృందం చే ఆటపాటలతో అవగాహన కల్పించడం తో పాటు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి SSK మేనేజర్ రమేష్ డా. కిరణ్మయి, సంస్థ మేనేజర్ శాంతరాజ్, కోఆర్డినేటర్ రవీందర్, సిబ్బంది యాకేందర్, శాంతారాణి, రేణుక, పద్మ, రేష్మ, మల్సూర్, రమాదేవి, ప్రవళిక, మురళి, అచ్చమ్మ, సరోజన, యాకయ్య, విజయ్, లక్ష్మి, లాల్ బీ, సత్తెమ్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రూ.10 లక్షల లోన్



వరంగల్ (వాయిస్ టుడే)మహిళలకు రూ.10 లక్షల లోన్ మహిళల స్వయం ఉపాధి లక్ష్యంగా 'మహిళా ఉద్యమ్ నిధి స్కీమ్' పేరుతో కేంద్ర ప్రభుత్వం SIDBI (స్మాల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. వ్యాపారం చేయాలనుకునే మహిళలు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. 10 ఏళ్లలో దానిని తిరిగి చెల్లించాలి. ఎంఎస్ఎంఈ, ట్రేడింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల బిజినెస్‌లకు ఈ లోన్ ఇస్తారు. స్థానిక బ్యాంకులలో సంప్రదించవచని అధికారులు తెలిపారు.

## కమలం గూటికి మరో బిఆర్ఎస్ ఆగ్రనేత



హన్మకొండ జిల్లా:మార్చి 09 (వాయిస్ టుడే) పార్టీ మార్పు వార్తలపై స్పందించిన మాజీ ఎంపీ సీతారాం నాయక్ స్పందించారు. శనివారం ఉదయం ఓ మీడియా ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో తనకు గుర్తిం పు దక్కలేదని అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో ఎన్నో అవమానాలు ఎదు ర్కొన్నా అని భావోద్వేగానికి గురయ్యారు. ఐదేళ్ల పాటు రాజకీయంగా నన్ను అడ్డుకున్నారని కీలక ఆరోపణలు చేశారు. ప్రస్తు తం నన్ను ఒక జాతీయ పార్టీ గుర్తించిందని అన్నారు. కిషన్ రెడ్డి తనను కలిసి పార్టీలోకి ఆహ్వానించారు. రామప్పకు జాతీయ హెూదా తీసుకొచ్చినందుకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఇక నేను నిర్ణయం తీసుకు న్నాను. నన్ను గుర్తించే పార్టీలోనే చేరుతా' అని ప్రకటించారు. మహబూ బాబాద్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు ఈ సంద ర్భంగా మనసులో మాట బయటపెట్టారు. కాగా, శుక్రవారం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వరంగల్ జిల్లాలో పర్యటిం చిన సంగతి తెలిసిందే. ఇదే తరుణంలో ఆయన హన్మ కొండలోని సీతారాం నాయక్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. బీజేపీలోకి రావాలని ఆహ్వా నించారు. అనుచరులు, శ్రేయోభిలాషులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని సీతారాం నాయక్ చెప్పారు. సీతారం నాయక్‌తోపాటు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావును కూడా బీజేపీ నాయకులు కలిసి పార్టీలోకి ఆహ్వానించినట్టు సమా చారం.




## బదిలీపై వెళ్తున్న వరంగల్ ఏసీపి బోనాల కిషన్‌కు వీడ్కోలు సబ్ డివిజన్ పోలీసులు

వరంగల్ 09 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ మట్టే వాడ పోలీస్ స్టేషన్ ఏ సి పి గా సంవత్సర కాలంగా విధులు నిర్వహించి వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడుతూ పేద ధనిక బేధం లేకుండా అందరిని సమానత్వ భావనతో చూస్తూ బాధితులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకొని ఎటువంటి తీవ్ర నేరాలు జరగకుండా చూసినటువంటి వరంగల్ ఏసిపి బోనాల కిషన్ బదిలీలో వెళ్తూ ఉన్నందున శనివారం నాడు వరంగల్ సబ్ డివిజన్ పోలీసులు అందరూ కలిసి వీడ్కోలు పలకడం జరిగింది. ఇట్టి సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి ఎం. ఏ భారీ వరంగల్ ఎసిపి నందిరాం నాయక్ , సిఐలు టి గోపి, మల్లయ్య, పవన్ కుమార్, ఎస్సైలు కే కుమార్, నవీన్ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమారపు లావణ్య



పెద్దపల్లి జిల్లా: మార్చి. 9 (వాయిస్ టుడే) గోదావరిఖని: తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా-2024 కమిటీని ఈరోజు ఎన్నుకున్నారు. ఈ మేరకు బీజేపీ-మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సోమారపు లావణ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మరోసారి అవకాశం ఇచ్చినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి కి బిజెపి అనుబంధ సంఘాల నాయకులు సోమారపు లావణ్య కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నన్ను నియమించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదములు అలాగే బీజేపీ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని బిజెపి పార్టీ నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమం పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ బిజెపి పార్టీ కి ప్రతినిత్యం సేవలు అందిస్తానని నా హృదయపూర్వక ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియ చేస్తున్నావు.

## సహకార రంగ అభివృద్ధికి దిశానిర్దేశం కానున్న నేషనల్ కోఆపరేటివ్ డేటా బేస్ పోర్టల్

### వివరాలు వెల్లడించిన స్టేట్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. ల్. న్. టి. శ్రీనివాస్




సైదాపూర్ (వాయిస్ టుడే):కేంద్ర హోం మంత్రి, సహకార మంత్రి అమిత్ షా,నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్‌ను ప్రారంభించి, న్యూఢిల్లీలో 'నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్ 2023 ఎ రిపోర్ట్'ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ, సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భుటానీతో పాటు పలువురు ప్రముఖులు హాజరైయ్యారు.అమిత్ షా తన ప్రసంగంలో,భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా సహకార డేటాబేస్ ప్రారంభోత్సవం జరుగుతున్నందున, సహకార రంగం,దాని విస్తరణ, బలోపేతం కోసం చాలా ముఖ్యమైన కార్యక్రమంగా గుర్తించబడింది.1960ల తర్వాత జాతీయ విధానంలో ప్రతి రాష్ట్రంలోని సహకార ఉద్యమాల మధ్య సమన్వయం అవసరమని భావించామని కేంద్ర సహకార మంత్రి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని సహకార మంత్రిత్వ శాఖను స్థాపించి దానిని కార్యరూపం దాల్చారని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లలో దేశంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) కంప్యూటరైజ్ అయ్యాయని, అన్ని రాష్ట్రాలు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు ఉమ్మడి చట్టాలను ఆమోదించాయని ఆయన పేర్కొన్నారు.పిఏసిఎస్‌తో అనుబంధం కలిగి ఉండటానికి మేము 20కొత్త కార్యకలాపాలను ప్రవేశపెట్టామని, తద్వారా లాభాలను ఆర్జించడానికి వీలు కల్పిస్తామని అమిత్ షా చెప్పారు.పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ వల్ల వాటి అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 2027నాటికి దేశంలోని ప్రతి గ్రామంలో పీఏసీఎస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్‌పై మూడు దశల్లో పనులు చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం ప్రారంభించిన సహకార సంఘాల విస్తరణ ప్రచారంలో ఈ డేటాబేస్ మార్గం సుగమం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మహా జాతర విజయవంతం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## 3 లక్షలకు పైగా మంది భక్తుల రాక

వేములవాడ, మార్చి 9 (వాయిస్ టుడే) మహా శివరాత్రి జాతర విజయవంతమైన సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ శనివారం వేములవాడలో మాట్లాడారు. అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడగలిగామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. రూ.4.5 కోట్లతో భక్తులకు సౌకర్యాలు కల్పించిందన్నారు.

### మంత్రి ప్రత్యేక చొరవ

జాతర విజయవంతం కు మార్గదర్శనం చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తమకు అందుబాటులో ఉంటూ జాతర ఏర్పాట్ల పై పలు సూచనలు, సలహాలు అందజేశారని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉంటూ పర్యవేక్షణ చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులకు విప్ ధన్యవాదాలు తెలియజేశారు.మీడియాకు ధన్యవాదాలు మహా శివరాత్రి జాతర, దక్షిణ కాశీ గా ప్రసిద్ది చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రాశస్త్యాన్ని మీడియా ప్రపంచానికి చాటి చెప్పిందని విప్ కొనియాడారు. జాతరను విజయవంతం చేయడంలో సహకారం అందించిన మీడియా ప్రతినిధులకు విప్ కృతజ్ఞతలు తెలిపారు.

### అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారంతో

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది జాతర



పనుల్లో కష్టపడి పనిచేశారని, భక్తులకు ఇబ్బంది లేకుండా తమ వంతు కృషి చేశారని విప్ వివరించారు. ఆర్టీసీ సంస్థ దాదాపు 400 బస్సులను కేటాయించి. 3వేల ట్రిప్పులు నడిపిందని తెలిపారు. దాదాపు 3 లక్షలకు పైగా మంది భక్తులు తరలి వచ్చి రాజన్నను దర్శించుకున్నారని జాతర సందర్భంగా రాజన్న ఆలయ ఆర్జిత సేవల ద్వారా వచ్చిన ఆదాయం వివరాలు ఈ ఓ వెల్లడించారు.

### ఆలయ ఈఓకు సన్మానం

రాజన్న ఆలయంలో మూడు రోజులుగా నిర్వహించిన మహాశివరాత్రి జాతర విజయవంతం కావడానికి కృషి చేసిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఆలయ సిబ్బంది తో పాటుగా ప్రెస్ మీడియా మిత్రులకు ఆలయ ఈవో డి కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. జాతర విజయవంతంగా నిర్వహించినందుకు గానూ రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం కార్యాలయంలో ఆలయ ఈఓ. డి కృష్ణ ప్రసాద్ ను కలసి అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సంకేపల్లి హరికిషన్



గౌరవాధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు నాగుల మహేష్ అరుణ్ ఎడ్ల శివ సాయి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ క్యాంపు పరిశీలన

రాజన్న ఆలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రోటోకాల్ కార్యాలయం నందు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆలయ ఉద్యోగులతో కలిసి ఈఓ కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. అనంతరం అక్కడ వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఎంత మంది భక్తులు మెడికల్ క్యాంపును ఉపయోగించుకున్నారని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు ,వీరి వెంట ఆలయ ఈ ఈ,రాజేష్,ఎలక్ట్రిక్ డి. శేఖర్ తదితరులు ఉన్నారు.



## మంత్రి ఉత్తమ్ హుజూర్ నగర్ లో పర్యటన పట్టణంలోని అభివృద్ధి పనుల పరిశీలన

### త్వరగా పట్టణ అభివృద్ధి పనులు పూర్తి చేయండి అధికారులు ఆదేశించిన మంత్రి ఉత్తమ్

హుజూర్ నగర్, (వాయిస్ టుడే ప్రతినిధి ) హుజూర్‌నగర్ లో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో కలిసి హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు నిధుల మంజూరు. టౌన్ హాల్ డెవలప్మెంట్ పై సమీక్ష మరియు పట్టణంలోని మెయిన్ రోడ్డు పనుల పరిశీలన, రామస్వామి గట్టు వద్ద మోడల్ కాలనీకి 74 కోట్ల నిధులు మంజూరు చేసిన జరుగుతున్న పనులను పరిశీలించి క్రైస్తవుల కొరకు బరిగల గ్రౌండ్ కి 50 లక్షల రూపాయల నిధుల మంజూరు పనుల పరిశీలన చేసిన మంత్రి ఉత్తమ్ తో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులు కు వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,ఎంఏ అబ్దుల్ మజీద్,ఆదర్ల శ్రీనివాస్ రెడ్డి,జక్కుల మల్లయ్య,సమ్మెట సుబ్బరాజు,అట్లూరి హరిబాబు,జింజిరాల సైదులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దొండపాడులో అంగ రంగ వైభవంగా శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి 35వ కళ్యాణం

హుజుర్ నగర్,(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు స్వర్ణ శ్రీ రామచంద్ర మూర్తి , స్వర్ణ ఫణి సూర్య , ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం అభిషేకాలు నిర్వహించాము . ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణ మహోత్సవం కాకతీయ సిమెంట్ వారి యజమాన్యంతో జరిపించడం జరిగింది .అని ఆలయ అర్చకులు తెలిపారు.

## చందు ఆంజనేయులుకు.. నారీ సేవ.. ఫెమినిస్ట్ పురస్కారం..2024



హొప్ స్వచ్ఛంద సంస్థ..మరియు సింధు అర్ట్స్ అకాడమీ అధ్యక్షులు దయ్యాదా వెంకన్న, అనితల అధ్వర్యంలో నారీ శక్తి పురస్కారాలను 50 మందికి పైగా స్త్రీలకు అందచేశారు..వీరిలో పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ, నర్స్ , వ్యవసాయ, వృత్తి, కళా,సేవా, రాజకీయ సంఘటిత, అసంఘిటిత రంగాలుకు చెందినవారు వున్నారు.. అంతర్జాతీయ మహిళా దినత్సవం కు ముఖ్య అతిథిగా పాల్వాయి రజని కుమారి, గౌరవ అతిథిగా విశ్రాంత ప్రాచార్యాలు చందు ఆంజనేయులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమం సూర్యాపేట నల్గొండ జిల్లా బ్రాహ్మణ స్టేడియంలో 8వ తేదీన జరిగింది..ఈ కార్యక్రమం లో చందు మాట్లాడుతూ..అవనికే అందం స్త్రీ అని,సహనం, విద్య వాణి, సృష్టికి మూలం, శక్తికి మూలం, మమతల దీపం,శాంతికి సంకేతం,అని కొనియాడారు. కార్యక్రమంలో రచయితలు కృష్ణ,గణేష్, పాల్గొన్నారు..దీనిలో భాగంగా చందు ఆంజనేయులు కు ఫెమినిస్ట్ పురస్కారం 2024 నుప్రధానం చేశారు.. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు,గేయాలు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి..

# శివనామస్మరణతో మార్మోగిన శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయం

## కనుల పండువగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

## భారీగా పోటెత్తిన భక్తులు

## నేడు బద్దీపోచమ్మకు బోనాలను సమర్పించనున్న భక్తులు

రుద్రంగి, మార్చి09, వాయిస్ టుడే ప్రతినిధి: శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ నిర్వహించి అభిషేకాలు చేశారు.

తెల్లవారుజామునే గర్భగుడిలోని శివుడికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ అనంతరం స్వామి వారికి మేళతాళాలు, వేద మంత్రాల మధ్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కల్యాణాన్ని వీక్షించారు.



ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ కమిటీ చేర్మేన్ ముడరపు గంగారెడ్డి దంపతులు, విడిసి చేర్మేన్ కొమ్ముల రవీందర్ రెడ్డి దంపతులు, వేములవాడ నర్సయ్య, తొట్ల కొమురయ్య, నాయిని సౌందర్య, అల్లూరి రమేష్, నాగుల కవిత స్వామి వారికి మంగళసూత్రాలను, తలంబ్రాలను తీసుకొచ్చారు. దేవాలయం శివనామస్మరణతో మార్మోగింది. స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ప్రజాప్రతినిధులు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు మాజీ సర్పంచ్ అల్లూరి మనసా, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ బాధనవేని రాజారాం, విడిసి చేర్మేన్ కొమ్ముల రవీందర్, ఆలయ కమిటీ చేర్మేన్ ముడారపు గంగారెడ్డి, జులా దిలీప్,నాంచారి రాజేందర్, అల్లూరి రాజారెడ్డి,నాయిని రెడ్డి, అన్ని కుల సంఘాల ప్రజలు, మహిళలు, యువకులు,గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం

రుద్రంగి, మార్చి09, వాయిస్ టుడే ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవన్నీ శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అలాగే జాతరకు వచ్చే భక్తుల కోసం అన్నదానం కార్యక్రమన్నీ నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమన్నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజున బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర కల్యాణం జరిపించడం సంతోసకరమని అన్నారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసిన గౌడికర్ హీరోజ్ ను అభినందించారు.రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులను అభినందనలు తెలిపారు.ప్రజాలందరిపై ఆ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..



## అక్రమంగా తరలిస్తున్న మట్టి దందను అధికారులకు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

### తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

భీమదేవరపల్లి వాయిస్ టుడే మార్చ్ 09: భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృధ్విరాజ్ గౌడ్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలంలోనీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు గట్లనర్సింగాపూర్ నుంచి కొత్తకొండ వరకు కొప్పూర్ గద్దల బండ నుండి వంగర క్రాస్ వరకు వంగర ఫుడ్ ప్రాసెసింగ్ అభివృద్ధి పనుల పేరుతో మట్టి గుట్టలను తవ్వుతు కొట్లా రూపాయలను పోగు చేసుకుంటూ . రైతులు అడ్డుపోతే వారిని బెదిరింపులకు గురి చేస్తూ. మైనింగ్ పర్మిషన్ లేకుండా టిప్పర్ లు జేసీబీ లతో పెద్ద ఎత్తున దందా సాగిస్తున్నారు. ఫీల్డ్ మీదికి రెవెన్యూ అధికారి ఆర్ ఐ, వంగర ఎస్సై ని రప్పించిన ఎలాంటి ఆధారాలు చూపించకపోవడం జరిగింది. ఈరోజు భీమాదేవరపల్లి తహసిల్దార్ కు రాత పూర్వకంగా బీజేపీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండు సారయ్య శ్రీ రామోజు శ్రీనివాస్. దొంగల వేణు. బైరి సదానందం. సింగం రాజేందర్. చొప్పరి నవీన్. అంబీర్ రామారావు. తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతి విద్య మందిర్ లో వీడ్కోలు హంగామా




భింగల్, మార్చి09, వాయిస్ టుడే ప్రతినిధి: భింగల్ పట్టణంలోని శ్రీ సరస్వతి విద్య మందిర్ పాఠశాలలో వీడ్కోలు వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. 10తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా, బసంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చవచ్చన్నారు. అదేవిధంగా వచ్చే విద్యాసంవత్సరం నూతన విద్యా విధానం ను అమలు పరుస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. ముగింపులో విద్యార్థులు చేసిన పాటలు, నృత్యాలు, డ్యాన్సులతో పాఠశాలలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నర్సయ్య, సుధాకర్ రావు, అరవింద్, శ్రీధర్,భన్, ప్రిన్సిపాల్ రవి కుమార్,ప్రధానఉపాధ్యాయులు నర్సారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## హుజుర్ నగర్ పట్టణ క్రైస్తవ పాస్టర్లలు ఉత్తమ్ కు ఘన సన్మానం

హుజుర్ నగర్, (వాయిస్ టుడే ప్రతినిధి ) సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణ క్రైస్తవుల సమాధుల స్థలం మౌలిక వసతుల కొరకు యాభై లక్షలు రూపాయలు కేటాయించి సమాధుల స్థలం పరిశీలన కొరకు ప్రభుత్వ అధికారులతో విచ్చేసిన హుజుర్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కు స్థానిక యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ ఆ ప్రభు దీవెనలు మెండుగా ఉండి ఆయురారోగ్యాలతో హుజుర్నగర్ అభివృద్ధిలో దూసుకుపోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమములో హుజుర్నగర్ పట్టణ కోర్ కమిటీ పెద్దలు మీసా దేవసహాయం గారు టౌన్ పాస్టర్లు మంద ఇస్సాక్ , పెద్దపంగు ఆమోసు , రాజారావు , యోసేపు, రాజేష్ శామ్యూల్, రవీంద్ర హెబెల్ , సంతోష్ కుమార్ , రవికాంత్ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



## వైద్యులు మానవసేవయే మాధవసేవగా భావించాలి

### ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి బ్యూరో మార్చి 9 (వాయిస్ టుడే) వైద్యులు మానవసేవయే మాధవసేవగా భావించాలి. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. పేద ప్రజలకు సేవ చేస్తే దేవుడికి సేవ చేసినట్లుగా వైద్యులు భావించాలని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో శనివారం వంద పడకల అదనపు గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవాగా వైద్యులు భావించాలని సూచించారు. వైద్యులు అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. రూ.4.53 కోట్లతో ప్రభుత్వాసుపత్రిలో వంద పడకల కోసం అదనపు గదుల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వాసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్ట్ 21,22 ప్యాకేజీ పనులను పూర్తి చేయడానికి రూ.28 కోట్ల నిధులు మంజూరు చేయాలని తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. రెండు ప్యాకేజీలు పూర్తయితే ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గంలోని ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందుతుందని, తద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతోందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకలు అదనంగా ప్రారంభించడంతో జిల్లా ప్రజలకు మరింత ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరారు. సమావేశంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రామ్ సింగ్, డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇందూ ప్రియ, కౌన్సిలర్ స్వప్న, జడ్పిటిసి సభ్యులు నా రెడ్డి మోహన్ రెడ్డి, తిరుమల్ గౌడ్, వైద్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత అన్ని ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన

### రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట, మార్చి 9(వాయిస్ టుడే ప్రతినిధి) వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేటలో స్థానిక జి.జి.హెచ్ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణ పనులు చేపట్టనున్న సూపర్ స్పెషలిటీ, టీచింగ్ ఆసుపత్రి స్థల పరిశీలన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు, మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో వైద్యుల కొరత లేకుండా అలాగే మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. సర్వే నెం. 765 అండ్ 766 లో గల 5 ఎకరాల 8.5 గుంటల స్థలం లో రూ.190.50 కోట్లతో చేపట్టే సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి, టీచింగ్ ఆసుపత్రి పనులను సత్వరమే చేపట్టాలని డి.జే. పి.ఆర్. కన్స్ట్రక్షన్ అధిపతి శశిబూషన్ ను అలాగే సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పక్కనే ఉన్న పాత పాలిటెక్నిక్ కళాశాల వివరాలను అడిగి తెలుసుకొని తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు . మురలీధర్ రెడ్డి, కోటా చలం, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఈ. ఈ ఎం.ఏ అజీజ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి.ఎస్.పి. రవి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కామారెడ్డికి పట్టిన శని

### డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మరియు ఏడు మండలాల అధ్యక్షులు ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కామారెడ్డికి పట్టిన శని అన్నారు. గెలిచిన 100 రోజుల్లోనే 150 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేశారు. ఈరోజు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రత్యేక నిధులు తీసుకువస్తుంటే జీర్ణించుకోకుండా అవాకులు చావకులు పేలుతున్నాడు. ఖబర్దార్ రమణారెడ్డి అభివృద్ధి చేయడం చేతకాకపోతే ఇంటికాడ కూర్చో కానీ ఏదో ప్రోటోకాల్ అని దాన్ని అడ్డం పెట్టుకొని అభివృద్ధిని అడ్డుకుంటే మాత్రం నిన్ను వదిలేది లేదు. నియోజకవర్గ ప్రజలందరూ మీ ఇంటి ముందు వచ్చి కూర్చునే సమయం ఆసన్నమైంది ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దాక నిన్ను వదిలిపెట్టం. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో చేతగాని సవాలు విసిరావు నువ్వు మాట మీద నిలబడే వ్యక్తివి అయితే రాజీనామా చేస్తా అన్నావ్ రాజీనామా చేసి డిపాజిట్ తెచ్చుకో చాలు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించుకోకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాను.

# భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ రవన్న స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తాం

### పట్టణంలో పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

### సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్



వాయిస్ టుడే ప్రతినిధి (మార్చి 10 న) సూర్యాపేట జిల్లా: భారత విప్లవోద్యమ నాయకులు, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ రవన్న పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని మాస్ లైన్ పార్టీతో ప్రజా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తూ, పేదలందరికీ ఇండ్ల స్థలాలు వచ్చే వరకు పోరాడాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) 8వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ శివారు లెనిన్ నగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సంధర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక పాల్గొని మాట్లాడుతూ భూమి,భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం సమ సమాజమే లక్ష్యంగా 48 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపిన భారత విప్లవోద్యమ నేత సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) అన్నారు. కామ్రేడ్ రవన్న నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేశాడు అన్నారు. వీరి మరణం భారత విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు, ప్రజాపంథాకి తీరని నష్టం అయినప్పటికీ ఆయన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని మాస్ లైన్ పార్టీతో ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్మిస్తామని వారన్నారు. అదే విధంగా పట్టణంలోని కుడ కుడ శివారు సర్వే నంబర్ 126 ప్రభుత్వ స్థలంలో పేదలు గుడిసెలు వేసుకొని ఉన్న స్థలాలనూ రెడ్డి కమ్యూనిటీ హాల్ కి ఇవ్వడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించలన్నారు. తక్షణమే నిలువ నీడ లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, లేకపోతే పట్టాలు ఇచ్చే వరకు ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రమేష్, కోశాధికారి వాజీద్, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా కోశాధికారి జయమ్మ,పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్,సైదులు, రమేష్, రవి, రాజు, ఉపేందర్, లక్ష్మి, పద్మ, రమణ,గౌరమ్మ పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలోని NCWA ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ను నిర్వహించిన కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం




భద్రాద్రి కొత్తగూడెంవాయిస్ టుడే మార్చి 9: శనివారం న కొత్తగూడెం ఏరియాలోని NCWA ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 53 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్న గా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి వారికి క్వార్టర్స్ లో అలాట్మెంట్ చేయడం జరిగింది 53 దరఖాస్తులకు గాను 28 మంది క్వార్టర్స్ ను వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 13 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు మరియు 12 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, ఏజిఎం (ఈ & ఎం) వి.దుర్గాప్రసాద్, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ బి శివ కేశవరావు మరియు సీనియర్ పిఓ లు ఎం.మురళి, జి.సంఘమిత్ర ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



## భువనగిరి కిల్లా నగర్ శివాలయంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- శివరాత్రి పండుగను పురస్కరించుకుని భువనగిరి కిల్లా నగర్ శివాలయంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వొడిచ్చర్ల కృష్ణ యాదవ్, డాకురి ప్రకాష్, నాగారం శంకర్,ఇండ్ల శీను,ఆడపు శీను, చేదురువెల్లి నాగులు, కొయ్యేడి రమేష్,శివ యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు బరోసా సెంటర్ ద్వారా న్యాయం జరగాలి

**మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యత**

**భరోసా పై జిల్లాలో అవగాహన కల్పించాలి**

**ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి**

**భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



సూర్యాపేట ,మార్చి 9(వాయిస్ టుడే ప్రతినిధి) మహిళల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి భరోసా కేంద్రం ద్వారా న్యాయం జరగాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరా ల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రంలో సువెన్ ఫార్మా కంపెనీ ప్రక్కన పోలీసు శాఖ, సువెన్ ట్రస్ట్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ బరోసా సెంటర్ల ఏర్పాటు చేసిన పోలీసు శాఖ, భాగస్వామ్యం ఐన సువెన్ ఫార్మా ను మంత్రి అభినందించారు. మహిళల, బాలలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు మంత్రి ఆదేశించారు. మహిళా రక్షణ చట్టాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి నిర్మూలనలో కటినంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలపై వేదింపులు, హత్యాచారం, దాడులకు, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లకు ఒకే చోట కేసుల నమోదు, వైద్య, న్యాయ, మానసిక దైర్యం, అవసరమైన పిల్లలకు విద్యా వసతి, పునరావాసం, కౌన్సిలింగ్ ఇవ్వడం, కోర్టుల విషయాలు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం అనే ఆలోచన చాలా మంచి ఆలోచన అని, ఈ ఏర్పాటు ఆలోచన చేసిన పోలీసు శాఖను, భాగస్వామ్యమైన సు ఫార్మా ట్రస్ట్ ను అభినందించారు. మహిళల రక్షణలో పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలను, బాలలను వేదించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. భౌతిక దాడులను, హత్యాచారం దాడులను అడ్డుకోవడం మన అందరి బాధ్యత, వేదింపులకు సంభందించి దైర్యంగా పిర్యాదు చేయాలి అని మంత్రి తెలిపినారు. బరోసా సెంటర్, షీ టీమ్స్ పని తీరు, చట్టాల అమలుపై గ్రామాల్లో అవగాహనా కల్పించాలని సూచించారు.

జిల్లాలో గంజాయి రవాణా, అమ్మకాలను నిరోధించడంలో పోలీసు శాఖ నిరంతర కృషి చేయాలని, గాంజా ములాను గుర్తించి పూర్తి స్థాయిలో అరికట్టాలని, గంజాయి రహిత జిల్లాగా, గంజాయి రహిత రాష్ట్రంగా చేయండంలో బాగా పని చేయాలని ఆదేశించారు. ఎస్పీ రాహుల్ హెగ్డే బరోసా సెంటర్ యొక్క ఏర్పాటు లక్ష్యం, ఉద్దేశ్యం గురించి వివరించారు, దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినది ఎస్పి అన్నారు. మహిళల రక్షణగా, పిల్లల పై లైంగిక దాడుల నివారణ, నిరాదరణకు, దాడులకు గురైన మహిళలకు, పిల్లకు అండగా ఉండడం ఒకేచోట అవసరమైన అన్ని సహాయాలు అందించడం లక్ష్యం అని అన్నారు. కేసులో నేరస్తునికి శిక్ష పడే వరకు, కేసు ముగిసే వరకు సపోర్ట్ పరసన్, లీగల్ అడ్వైసర్, మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉంటారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు, జిల్లా కలక్టర్ వెంకట్రావు, జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే, స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ పద్మ, సువెన్ యాజమాన్యం, దామోదర్ రెడ్డి, చెవిటి వెంకన్న, వేనారెడ్డి. అదనపు ఎస్పీ లు నాగేశ్వర రావు, జనార్ధన్ రెడ్డి, వెంకటరమణ, రవి కుమార్, బరోసా సెంటర్ సిబ్బంది మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ

**- జిల్లాలోని మిగితా ముగ్గురు ఎంఎల్ఏ లను ఎందుకు ఆహ్వానం పలకలేదు?**

**- అధికార పార్టీ నాయకులకు డబ్బులు ఇచ్చి కామారెడ్డిలో పోస్టింగ్ వేయించుకున్నారు ఇక్కడ అవినీతి జరగనివ్వను - కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి హెచ్చరిక..**





కామారెడ్డి బ్యూరో మార్చ్ 9 (వాయిస్ టుడే) ఏ ప్రోటోకాల్ ప్రకారం మహమ్మద్ ఆలి షబ్బీర్ ఆలిని ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆహ్వానం పలికారని ప్రభుత్వ సలహాదారు పేరు శిలాఫలకం పై ఏ జీఓ ప్రకారం పెట్టారు కలెక్టర్ సమాధానం చెప్పాలి. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రశ్నించారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి జిల్లాలోని మిగితా ముగ్గురు ఎంఎల్ఏ లను ఎందుకు ఆహ్వానం పలకలేదు?అధికార పార్టీ నాయకులకు డబ్బులు ఇచ్చి కామారెడ్డిలో పోస్టింగ్ వేయించుకున్నారు కానీ ఇక్కడ అవినీతి జరగనివ్వను అని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి హెచ్చరించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల విషయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై, ప్రోటోకాల్ కి విరుద్ధంగా వ్యవహరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారుల తీరు పై విలేకరులతో మాట్లాడారు.ఈ సంధర్బంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వేంకట రమణ రెడ్డి మాట్లాడుతూ శనివారం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రారంభిస్తున్న 2వ అంతస్తు సేవలకు ఏ ప్రోటోకాల్ ప్రకారం మహమ్మద్ ఆలి షబ్బీర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆహ్వానం పలికారు అని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారు పేరు శిలాఫలకం పై ఏ జీఓ ప్రకారం పెట్టారు కలెక్టర్ సమాధానం చెప్పాలనీ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి జిల్లాలోని మిగితా ముగ్గురు ఎంఎల్ఏ లను ఎందుకు ఆహ్వానం పలకలేదు అని ప్రశ్నించారు. కొంత మంది ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకులకు డబ్బులు ఇచ్చి కామారెడ్డిలో పోస్టింగ్ వేయించుకున్నారు కానీ ఇక్కడ అవినీతి జరగనివ్వను అని హెచ్చరించారు.

# ఎంపీ వద్దిరాజు ఎర్రవరం ఆలయ సందర్శన





కోదాడ ,మార్చి9 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఎర్రవరం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.కోదాడ మండలం ఎర్రవరంలో కొలువైన స్వయంభు శ్రీబాల ఉగ్ర లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా పూజారులు,మున్నూరుకాపు ప్రముఖులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు తమ గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితులు శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎర్రవరం ఆలయ అభివృద్ధికి పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు 52వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా పూజారులు నరసింహా మూర్తి చార్యులు, శ్రీనివాసాచార్యులు,ఆలయ సిబ్బంది తారక్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆవుల రామారావు,జాబిశెట్టి చంద్రమౌళి,పోశం పూర్ణయ్య,కత్తి వెంకటేశ్వర రావు,బుర్రా చంద్రమౌళి తదితరులు ఎంపీ రవిచంద్రకు ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు ఆకుతోట ఆదినారాయణ,నానబాల హరీష్,గోపాల్, చంద్రశేఖర్,చెన్నయ్య,నరేష్ తదితరులు ఉన్నారు. భువనగిరి కిల్లా నగర్ శివాలయంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు.

## మహబూబాబాద్ పార్లమెంట్ MP అభ్యర్థిగా బలరాం నాయక్‌ని ప్రకటించడం పట్ల భద్రాచల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

వాయిస్ టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ MP అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ ని ఎంపిక చేయడం పట్ల భద్రాచల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... గిరిజన ముద్దుబిడ్డ పోరిక బలరాం నాయక్ ని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం ఆనందకరమైన విషయం అని. బలరాం నాయక్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా పార్లమెంట్లో భద్రాచల ప్రాంత సమస్యలను వివరించి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు బలరాం నాయక్ కి దక్కుతుందని......



భద్రాచలం నియోజకవర్గం లో ప్రతి సమస్యపై అవగాహన కలిగిన వ్యక్తి బలరాం నాయక్ ని మరోసారి ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకోవాల్సిన అవసరం చాలా ఉందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రజలు ముందుకు వస్తున్న బలరాం నాయక్ ని గెలిపించుకోవాల్సిన బాధ్యత భద్రాచల నియోజకవర్గ ప్రజలపై ఉందని నాయకులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్,బత్తుల తిరుపతయ్య,%చీూఖ×% నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాస మల్ల రాము, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్, భూక్యా రంగ, భూక్యా వీరబాబు, మినీ హెూటల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి జిందా,దొడ్డిపట్ల కోటేష్,సిద్ధి గణేష్,పాలమూరు బసవరాజు,రాగం సుధాకర్, చింతిరేల అరుణ్ రాజ్,కాపుల యేసు,తెల్లం నరేష్,అలీం, మాగాపు రాజు, కోల్లపూడి వరుణ్,సాంబశివరావు మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ భూక్య శ్వేత,కట్ట కళ్యాణి, తుమ్మల రాణి, ఒంపోలు దేవకి,మద్దేటి జయ, గౌరీ, సోంపాక నీరజ, ముంతాజ్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు, పిలక వెంకటరమణారెడ్డి, కుంజ శ్రీను, కోడి చంటి, వెంకట నరసయ్య, తోట మల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బైంసాలో కత్తిపోటు కలకలం

నిర్మల్, వాయిస్ టుడే ప్రతినిధి మార్చ్ 9 : నిర్మల్ జిల్లా బైంసాలో ముస్లిం వర్గాల్లో కత్తిపోట్లు కలకలం రేగింది.సోయల్ అమ్మద్ అనే వ్యక్తి మరియు ఇతర ముస్లిం వ్యక్తులు కలిసి గొడవకు జరిగింది అని ఓవైసీ నగర్ కు చెందిన వ్యక్తి ,(26)కి కత్తిపోటు గాయాలు కావడంతో హుటాహుటిగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి నిర్మల్ తరలిస్తుండగా మార్గ మద్య లో మృతి చెందాడు.పోలీసులు విచారణ జరిపించి కత్తిపోలు జరిపిన వ్యక్తి కొరకు గాలింపు చర్యలు చేపట్టినారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం ఇద్దరు ముస్లిం వర్గాలకు చెందిన వ్యక్తులే అని ఇద్దరు స్నేహితులే అని. ఓవైసీ నగర్ కు చెందినవారుగా పోలీసులు చెబుతున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### నాగిరెడ్డిపల్లి శివాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలోని సువర్ణ శివలింగం దేవాలయాన్ని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు. అనంతరం సిద్ధ గురు శ్రీ రమణానంద మహర్షి ఆధ్వర్యంలో ప్రత్యక పూజల్లో పాల్గొన్నారు. సువర్ణ శివ లింగానికి బీర్ల ఐలయ్య అభిషేకం చేసారు. అనంతరం శ్రీ రమణానంద మహర్షి స్వామి వారి ఆశీస్సులను అందజేశారు.

# కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణోత్సవం

### దత్తపీఠం, మల్లికార్జున స్వామి, ఇతర ఆలయాల్లో వేడుకలు





మక్తల్ మార్చ్ 9 వాయిస్ టుడే ప్రతినిధి: మహాశివరాత్రి పర్వదినం లో భాగంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా అర్ధరాత్రి 12:00 లింగోద్భవ పూజలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో పాల్గొని మహాశివుడికి అభిషేకాలు నిర్వహించారు . శనివారం కళ్యాణ వేడుకలు కన్నులపండువగా కొనసాగాయి. మక్తల్ మండలం లోని పసుపుల వద్ద పవిత్ర కృష్ణా నది ఒడ్డున వెలసిన శ్రీ పాల శ్రీ వల్లభాపురం దత్త క్షేత్రంతొ పాటు మక్తల్ పట్టణంలోని శ్రీ ఉమా మహేశ్వరాలయం ,శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం మండలంలోని కర్ని ,జక్లేర్ గ్రామాలలో లో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వేడుకలను ఘనంగా జరిపించారు. దత్త క్షేత్రం లో అర్చకులు రాఘవేంద్ర శివపార్వతుల కల్యాణం జరిపించారు .పెద్ద ఎత్తున హాజరైన భక్తులు శివపార్వతులకళ్యాణం కనులవిందుగా తిలకించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాత నిరంజన ,శ్రద్ధనంద స్వామి, దత్తక్షేత్రం ట్రస్టు ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి ఎంపీపీ అధ్యక్షురాలు పసుపుల వనజ దత్తు, ట్రస్టు సభ్యులు పసుపుల దత్తు, రవీందర్ రెడ్డి , చిట్యాల లక్ష్మణ్, కర్ని జగదీష్,ముస్లాయి పల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు .

**వల్లభాపుర దత్తపీఠంలో...**

వల్లభాపుర దత్తపీఠంలో శివరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మక్తల్ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు.బాల్చేడ్ శివకుమార్ జయంతి దంపతులు, మహేష్ సాగర్ పవిత్ర దంపతులు భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకను వేదమంత్రోచ్ఛారణల మధ్య జరిపించారు .ఈ సందర్భంగా అర్చకులు తిప్పయ్య స్వామి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదిన విశిష్టత భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల కళ్యాణ వేడుకలను వేడుకల గురించి భక్తులకు వివరించారు. నిత్యం శివనామ స్మరణ చేయాలని శివాలయాన్ని దర్శించుకొనాలని ఆయన సూచించారు. సర్వజగద్రక్షకుడు పరమ శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అంటారు అని అలాంటి శివుడికి అభిషేకాలు చేయించడం దర్శించుకోవడం శివనామస్మరణ చేయడం ముక్తికి మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .అంతకుముందు స్వామివారికి ఘనంగా అభిషేకం చేయించారు .అనంతరం బాల్చేడ్ భీమన్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేపట్టారు.

**శ్రీ ఉమామహేశ్వరాలయంలో.....**

మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో ఉమామహేశ్వరుల కళ్యాణం వేడుకలు కన్నులపండువగా జరిగాయి. మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఆలయ అర్చకులు సిద్ధరామయ్య స్వామి ఆధ్వర్యంలో సాలి విశ్వనాథ్ నీలమ్మ ,సాలి మల్లినాథ్ గిరిజ దంపతులు ఉమామహేశ్వరుల కళ్యాణం జరిపించారు .అనంతరం అర్ధరాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవ సమయంలో ఉమామహేశ్వరుడికి భక్తులు అభిషేకం చేసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భజన కార్యక్రమాలను చేపట్టారు. స్వామి వారికి ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక అభిషేకం చేశారు. మద్యాహ్నం మహామంగళ హారతి తీర్థప్రసాద పంపిణీ చేపట్టారు. కార్యక్రమాల్లో ఉమామహేశ్వర ఆలయ కమిటీ సభ్యులు పోలేపల్లి అనంత కుమార్,చిన్న కృష్ణయ్య ,బి.శ్రీనివాసులు,వాకిటి అంజయ్య , సివి.ప్రవీణ్,నాని , జనమోళ్ళ పాపిరెడ్డి, కరణ్ ,నీలి శ్రీనివాసులం ,వి.భీమ్ రెడ్డి, వల్లభాపుర దత్తపీఠం విఠలానంద సరస్వతీ మహరాజ్, పూజారి రఘు, కమిటీ సభ్యులు చిట్యాల లక్ష్మణ్, చక్రధర్, ముస్లాయిపల్లి లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఖబర్దార్ రమణారెడ్డి అభివృద్ధి చేయడం చేతకాకపోతే ఇంటికాడ కూర్చో, ఏదో ప్రోటోకాల్ అని దాన్ని అడ్డం పెట్టుకొని అభివృద్ధిని అడ్డుకొకు

**- డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు**

కామారెడ్డి బ్యూరో మార్చ్9 (వాయిస్ టుడే) ఖబర్దార్ రమణారెడ్డి అభివృద్ధి చేయడం చేతకాకపోతే ఇంటికాడ కూర్చో,ఏదో ప్రోటోకాల్ అని దాన్ని అడ్డం పెట్టుకొని అభివృద్ధిని అడ్డుకొకు అని డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు అన్నారు. కామారెడ్డి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు, ఏడు మండలాల అధ్యక్షులు తో ఎర్పాటు చెసిన సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కామారెడ్డి కి పట్టిన శని అన్నారు.గెలిచిన 100 రోజుల్లోనే 150 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేశారని,శనివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రత్యేక నిధులు తీసుకువస్తుంటే జీర్ణించుకోకుండా అవాకులు చావకులు పేలుతున్నాడన్నారు.ఖబర్దార్ రమణారెడ్డి అభివృద్ధి చేయడం చేతకాకపోతే ఇంటికాడ కూర్చో కానీ ఏదో ప్రోటోకాల్ అని దాన్ని అడ్డం పెట్టుకొని అభివృద్ధిని అడ్డుకుంటే మాత్రం నిన్ను వదిలేది లేదని,నియోజకవర్గ ప్రజలందరూ మీ ఇంటి ముందు వచ్చి కూర్చునే సమయం ఆసన్నమైంది ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దాక నిన్ను వదిలిపెట్టంఅన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేతగాని సవాలు విసిరావు నువ్వు మాట మీద నిలబడే వ్యక్తివి అయితే రాజీనామా చేస్తా అన్నావ్ రాజీనామా చేసి డిపాజిట్ తెచ్చుకో చాలు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించుకోకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాఅన్నారు.



## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

కోదాడ మార్చి 9 (వాయిస్ టుడేప్రతినిధి) మహిళ దినోత్సవం సందర్భంగాదేశ మహిళల కు కానుక గా వంట గ్యాస్ పై 100 రూ తగ్గించి నందుకు మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు నూనె సులోచన నాయకత్వం లో శనివారం భారత ప్రధాని నరేంద్రమోదీ ధన్యవాదాలు తెలియ చేస్తూ ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉజ్వల లబ్దిదారులకు 300 రూ తగ్గిపును మరో రెండు సంవత్సరాలు తగ్గిచటం,ఇప్పుడుమళ్ళీ అందరి లబ్ది దారులకు మరో 100 రూ తగ్గిచటం హర్షనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ , పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు , కిసాన్ మోర్చా రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలుగుల చిట్టిబాబు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఎలగాని రాధాకృష్ణ , లక్ష్మి, రేణుక మండల అధ్యక్షులు దేవరశెట్టి సత్యనారాయణ అనంతగిరి ప్రధాన కార్యదర్శి సతీష్, మండల ఉపాధ్యక్షులు భూమా శ్రీనివాస్ ఈశ్వర రావు యారబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ఎడ్లబండ్ల గిరక పోటీలు

మక్తల్ మార్చ్ 9 వాయిస్ టుడే ప్రతినిధి మఖ్తల్ పట్టణంలోని బండ తిరుమలయ్య స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ఎడ్లబండ్ల గిరక పోటీలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శ్రీరామ్ పోటీలను ప్రారంభించగా..వార్డు కౌన్సిలర్లు మొగులప్ప, చీరాల సత్యనారాయణ, నేతలు మామిళ్ల కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో గెలిచిన వారికి మొదటి బహుమతి కింద అరతులం బంగారం, రెండో బహుమతి కింద మూడు మాసాల బంగారం, మూడో బహుమతి 15 తులాల వెండి, నాలుగో బహూమతి కింద పది తులాల వెండిని దాతలు అందించనున్నారు.



## అభయ ఆంజనేయ స్వామి గుడిలో శివయ్య కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి, ఉషారాణి దంపతులు

వాయిస్ టుడే న్యూస్, మార్చి 09 బోడుప్పల్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ఐఎన్ ఆభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, ఉషారాణి దంపతులు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.